News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :316 | ఖమ్మం | శనివారం డిసెంబర్ 27, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## హెచ్-1బీ వీసా కష్టాలు అమెరికా ముందు భారత్ ఆందోళన

- హెచ్-1బీ వీసా అంశంపై స్పందించిన భారత్
- వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు
- ఫిర్యాదులు అందినట్లు తెలిపిన రణధీర్ జైశ్వాల్
- భారత సంతతి వ్యక్తి మృతిపై కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అన్న భారత్



అమెరికా హెచ్-1బీ వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. ఈ విషయాన్ని తాము అమెరికా అధికారుల దృష్టికి

వివరాలు 2లో..




## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగుతది

ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్‌కు చెమటలు... మా అయ్య మొనగాడు: కేటీఆర్

- కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయన్న కేటీఆర్
- సంచులు మోసి పేమెంట్ కోటాలో రేవంత్ సీఎం అయ్యారంటూ విమర్శ
- మహిళలకు రూ.2500, తులం బంగారం హామీలు ఏమయ్యాయి? అంటూ నిలదీత
- కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతామన్న కేటీఆర్

వివరాలు 2లో..

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ నిర్వహించిన ఒక్క ప్రెస్ మీట్‌తోనే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని, అలాంటిది ఆయన అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగి చనిపోతాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత దోసల అనిల్, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

## అసెంబ్లీకి కేసీఆర్

- పాలమూరు-రంగారెడ్డి అంశంపై పోరుబాట.. భారీ బహిరంగ సభ
- పార్టీ నేతల సమావేశంలో భారాస అధినేత స్పష్టీకరణ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో తెలంగాణకు నష్టమని వెల్లడి
- ఫార్మాసిటీ, హెల్త్‌పాలసీపై చర్చకు పట్టుపట్టాలని నిర్ణయం



అసెంబ్లీకి హాజరుకావాలని భారాస అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నెల 29వ తేదీన ప్రారంభమయ్యే సమావేశాలకు తాను వస్తానని.. అధికార పక్షం ఎలాంటి ఎజెండాను ఖరారు చేస్తుందో చూసి ముందుకు వెళదామని పేర్కొన్నట్లు సమాచారం. పార్టీ నాయకులతో కేసీఆర్ శుక్రవారం సాయంత్రం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ పరంగా అనుసరించే వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపై అటు అసెంబ్లీ సమావేశాల్లో, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో బలంగా పోరాటం చేద్దామని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి కారణంగా తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిసింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపై అసెంబ్లీ సమావేశాల తర్వాత మహబూబ్‌నగర్ సమీపంలోని మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాలు 15 రోజులుండేలా అధికారపక్షాన్ని డిమాండ్ చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. సమావేశంలో కేసీఆర్ ఏమన్నారంటే.. 'కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు తెలంగాణకు ఎప్పుడూ ద్రోహమే చేస్తోంది. తెలంగాణ కోసం పుట్టిన భారాసకు తప్ప మరే ఇతర పార్టీకి రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పట్టింపు ఉండదు. నీళ్ల ప్రయోజనాల

వివరాలు 2లో..

## సిక్కువీరుల పరాక్రమాన్ని మరువలేం

మతమౌఢ్యాన్ని సాహసోపేతంగా అడ్డుకున్నారు

వీరపుత్రులకు మోదీ నివాళి



దిల్లీ: మొగల్ చక్రవర్తులు మతమౌఢ్యంతో క్రూరంగా వ్యవహరించి, ఇతర మతాల అస్తిత్వానికి సవాల్ విసిరిన సమయంలో వీరోచితంగా ఎదురుతిరిగి, ప్రాణాలర్పించిన సిక్కు బిడ్డల త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేమని ప్రధానిమోదీ పేర్కొన్నారు. మత పునాదుల్ని కదిలించేటంతగా భయభ్రాంతుల్ని చేయాలని చూసినవారిని అడ్డుకోవడంలో సిక్కుల పదో గురువు- గురు గోవింద్‌సింగ్ కుమారుల (సాహిబ్‌జాదె) శౌర్యపరాక్రమాలను

వివరాలు 2లో..

## కాంగ్రెస్ ఉన్నంత కాలం యూరియా కష్టాలు తప్పవా?



హైదరాబాద్: యాసంగి సీజన్ మొదట్లోనే రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం తెలంగా ణలో యూరియా కష్టాలు తప్పవా? అని మాజీమంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతులు యూరియా కోసం పాట్లు పడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏం చేస్తోందని శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన మండి పడ్డారు. "యూరియా కొరత కనిపించకుండా తీసుకొచ్చిన యాప్ ఇప్పుడేమైంది? మీరు జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చుంటే, రైతులు మాత్రం వేకువజాము నుంచే చలిలో చెప్పులు వరుసలో పెట్టుకొని యూరియా కోసం ఎదురు చూస్తున్నారు. ఇదేనా మీరు చెప్పిన మార్పు? గత సీజన్‌లో ఎదురైన యూరియా కొరత చేదు అనుభవాల నుంచి కూడా మీ ప్రభుత్వం ఏమీ నేర్చుకోలేదా?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.



## చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్...

### కేంద్రానికి మద్రాస్ హైకోర్టు కీలక సూచన


- 16 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియా నిషేధంపై కేంద్రానికి మద్రాస్ హైకోర్టు సూచన
- ఆస్ట్రేలియా తరహాలో చట్టం తీసుకురావాలని సిఫార్సు
- ఇంటర్నెట్‌లో అశ్లీల కంటెంట్ నుంచి చిన్నారులను రక్షించేందుకు ఈ వ్యాఖ్యలు
- చట్టం వచ్చేవరకు తల్లిదండ్రులు, పిల్లల్లో అవగాహన పెంచాలని ఆదేశం

సోషల్ మీడియా వినియోగంపై మద్రాస్ హైకోర్టు మదురై ధర్మాసనం కీలక సూచనలు చేసింది. ఆస్ట్రేలియాలో అమలు చేస్తున్న తరహాలోనే, 16 ఏళ్ల లోపు వయసున్న చిన్నారులకు సోషల్ మీడియాను నిషేధించేలా చట్టం తీసుకురావాలనే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఎస్. విజయ్ కుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై జస్టిస్ జి. జయచంద్రన్, జస్టిస్ కేకే రామకృష్ణన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇంటర్నెట్‌లో అశ్లీల చిత్రాలు, వీడియోలు సులభంగా అందుబాటులోకి రావడం వల్ల చిన్నారుల జీవితాలు ప్రమాదంలో పడుతున్నాయని పిటిషనర్ తన వాదన వినిపించారు. చిన్నారులు ఇలాంటి

వివరాలు 2లో..

## పాక్ అణ్వాయుధాలు కలవరపెడుతున్నాయి

### అమెరికా ముందు గతంలో ఆందోళన వ్యక్తంచేసిన పుతిన్



వాషింగ్టన్: పాకిస్థాన్ అణ్వాయుధాల విస్తరణపై రెండు దశాబ్దాల క్రితం అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్‌తో జరిగిన సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆందోళన వ్యక్తం చేసిన విషయం

వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరా మస్తాన్ ను మళ్లీ విచారించిన సిట్

- రెండున్నర గంటల పాటు కొనసాగిన విచారణ
- తనకు తెలిసిన అన్ని విషయాలు స్పష్టంగా చెప్పానన్న మస్తాన్
- తన ఫోన్ డేటాను అధికారులు తన ముందు ఉంచారని వెల్లడి

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీలక సాక్షిగా ఉన్న ఆరా మస్తాన్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరోసారి విచారించింది. సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ విచారణలో సిట్ అధికారులు మస్తాన్ రెండో స్టేట్‌మెంట్‌ను నమోదు చేశారు.



వివరాలు 2లో..

## బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్..



### అందుకే కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు

బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యిందని అన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. అందుకే కేసీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతు న్నారని విమర్శించారు. మెదక్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి.. గజ్వేల్ లో తొంబైకి పైగా స్థానాల్లో కాంగ్రెస్

వివరాలు 2లో..

# కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగిపోతుంది

- మొదటి పేజి తరువాయి

"మా అయ్య మొగోడు, తెలంగాణ తెచ్చిన మొనగాడు. ఆయన పేరు నేను బరాబర్ చెప్పుకుంటా" అని కేటీఆర్ అన్నారు. తాను గుంటూరులో ఇంటర్ చదివితే రేవంత్ రెడ్డికి వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు. "రేవంత్ అల్లుడు కూడా ఆంధ్ర వ్యక్తే కదా? ఆయన చిట్టినాయుడు కాదు, భీమవరం బుల్లోడు" అంటూ వ్యక్తిగత విమర్శలు చేశారు. సంచులు మోసి, జైలుకు వెళ్లి, పేమెంట్ కోటాలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని కేటీఆర్ ఆరోపించారు.ఎన్నికల హామీలను విస్మరించారని విమర్శిస్తూ, రేవంత్ రెడ్డిని "ఎనుముల రేవంత్ కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి" అని అభివర్ణించారు. కల్యాణలక్ష్మికి తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని సోనియా, ప్రియాంక గాంధీలపై ఒట్టువేసి ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు. హామీల గురించి ప్రశ్నిస్తే "గుడ్లు పీకి గోటీలు ఆడుతా", "లాగుల తొండలు ఇడుస్తా" అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న భాష దారుణంగా ఉందని అన్నారు. తాను తిట్టాలనుకుంటే
మూడు భాషల్లో పొల్లు పొల్లు తిట్టగలనని హెచ్చరించారు.రాబోయే ఎన్నికల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించే బాధ్యత తమదేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కేసీఆర్ అడగడంలో తప్పేముందని ప్రశ్నించారు.

# అసెంబ్లీకి కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగడదాం. ప్రజల్లోకి వెళ్లి ఉద్యమాలు నిర్మిద్దాం. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీ వేదికగా వివరిద్దాం. నీటి హక్కుల్ని పరిరక్షించుకుందాం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై భారాస నుంచి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు పట్టుపడదాం. అధికారపక్షం ఎలా స్పందిస్తుందో చూద్దాం.. దానికనుగుణంగా ముందుకు వెళదాం.

**రైతు సమస్యలపై పోరాటం**

రాష్ట్రంలో రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. ఎరువులు దొరక్క రైతులు అవస్థల పాలవుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. రైతులకు బోనస్ ఇవ్వట్లేదు. కరెంటు కూడా సరిగా రావడం లేదు. రైతాంగ సమస్యలపై అసెంబ్లీలో బలంగా పోరాడాలి. ఫార్మాసిటీ, 'హిల్ట్' పాలసీపై సమగ్ర చర్చకు గట్టిగా పట్టుపట్టాలి. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ రావడం లేదు. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటన్నింటిపై అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్‌ను నిలదీయాలి.

**బహిరంగ సభకు సన్నద్ధం కావాలి**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపై నిర్వహించే భారీ బహిరంగ సభకు ఇప్పట్నుంచే
సన్నద్ధం కావాలి. వాల్‌పోస్టర్లు, కరపత్రాలను సిద్ధం చేయాలి. లోకల్ హాల్ మీటింగ్‌లు, కార్యకర్తలతో సమావేశాలను నిర్వహించాలి" అని పార్టీ నేతలకు కేసీఆర్ సూచించినట్లు తెలిసింది. నల్గొండ జిల్లాలో మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలతో పాటు వికారాబాద్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి భారీగా జనసమీకరణపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

# సిక్కువీరుల పరాక్రమాన్ని మరువలేం

- మొదటి పేజి తరువాయి

దేశం మననం చేసుకుంటోందని చెప్పారు. దేశానికి గర్వకారణంగా నిలిచిన సాహిబ్‌జాదే బాబా జొరావర్‌సింగ్, బాబా ఫతేసింగ్‌ల బలిదానాలను స్మరించుకుంటూ శుక్రవారం నిర్వహించిన వీర్‌బాల్ దివస్‌లో ఆయన ప్రసంగించారు. "వయసు పరిమితులను, పరిస్థితులను అధిగమించి మొగలుల క్రూరత్వాన్ని అడ్డుకునేందుకు రాతి శిలలా సిక్కుబిడ్డలు నిలిచారు. ఎంతో వైభవోపేత గతమున్న దేశంలో, ఎంతో స్ఫూర్తిని నింపే అలాంటి యువకులు ఉన్నప్పుడు ఇక మనం సాధించలేనిది ఏముంటుంది? సాహిబ్‌జాదెలు పిన్నవయసువారైనా ఔరంగజేబును ఎదిరించారు. ప్రజల్లో భయం నింపి, మతమార్పిళ్లను బలవంతంగా జరిపించాలంటే నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయాలని ఔరంగజేబుకు తెలుసు. అందుకే సాహిబ్‌జాదెలను లక్ష్యంగా చేసుకున్నాడు. మన గురువులు సామాన్యులు కారని మాత్రం ఔరంగజేబు పరివారం తెలుసుకోలేకపోయింది. త్యాగానికి, స్ఫూర్తికి వారు సజీవ తార్కాణాలు. సిక్కు గురువులు, వీరపుత్రులు చూపిన ధైర్యం, నమ్మిన సిద్ధాంతాలు మనందరిలో బలాన్ని నింపుతాయి. వీరు చేసింది కేవలం అధికారం కోసం పోరాటం కాదు..
మన విలువలకు, మతపిచ్చికి మధ్య ఘర్షణ.. నిజాయతీకి, తప్పుడు ప్రచారానికి మధ్య పోరు" అని మోదీ చెప్పారు. జెన్ జడ్, జెన్ ఆల్ఫా యువత మనదేశాన్ని వికసిత భారత్‌గా మార్చగలదని చెప్పారు. వారిలో తొణికిసలాడే ఆత్మవిశ్వాసం, సత్తాను చూసి తనకెంతో నమ్మకం కలుగుతోందన్నారు. 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార' గ్రహీతలతో మోదీ ముచ్చటించారు.

# పాక్ అణ్వాయుధాలు కలవరపెడుతున్నాయి

- మొదటి పేజి తరువాయి

తాజాగా వెలుగులోకి వచ్చింది. అమెరికాకు చెందిన నేషనల్ సెక్యూరిటీ ఆర్కైవ్స్ 2001-2008 నాటి వివరాలను బహిర్గతం చేసింది. దీని ప్రకారం..2001లో స్లోవేనియాలో జరిగిన ఓ సమావేశానికి పుతిన్, నాటి అమెరికా అధ్యక్షుడు బుష్ హాజరయ్యారు. అణు కార్యక్రమాల నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దేశాల విషయంలో వ్యవహరించినట్లుగా.. పాక్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని నాడు బుష్‌ను పుతిన్ ప్రశ్నించారు. "అది అణ్వాయుధాలు కలిగిన సైనిక ప్రభుత్వం. అక్కడ ప్రజాస్వామ్యం లేదు. పశ్చిమ దేశాలు దానిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదు. దీని గురించి మాట్లాడాల్సిన అవసరం ఉంది" అని రష్యా అధ్యక్షుడు పేర్కొన్నారు. పాక్ పట్ల ఉదాసీనంగా వ్యవహరించడంపై పలు అనుమానాలు లేవనెత్తారు. ఇరాన్ అణు కార్యక్రమంలో పాక్ యురేనియాన్ని గుర్తించామని 2005లో జరిగిన మరో భేటీలో బుష్ వద్ద పుతిన్ ప్రస్తావించారు. పాక్ అణుపితామహుడు అబ్దుల్ ఖాదిర్ ఖాన్ కార్యకలాపాలు బయటపడిన తర్వాత ఆ దేశంపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చామని, ఖాన్‌తో పాటు అతడి అనుచరులను నిర్బంధించేలా చేశామని నాడు బుష్ వెల్లడించారు. ప్రజాస్వామ్య జవాబుదారీతనం లేని ప్రభుత్వాల చేతుల్లో అణ్వాయుధాలు అధికంగా ఉన్నాయని పుతిన్ పదేపదే లేవనెత్తగా.. ఆ సున్నితమైన పరిజ్ఞానం మరింత వ్యాప్తి చెందకుండా నిరోధించాల్సిన అవసరం ఉందని బుష్ సమర్థించినట్లు తాజాగా బయటపడిన పత్రాల్లో వెల్లడైంది.


# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరా మస్తాన్ ను మళ్లీ విచారించిన సిట్

- మొదటి పేజి తరువాయి

దీంతో కేసు దర్యాప్తు తుది దశకు చేరుకుంటోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆరా మస్తాన్.. గతంలో తాను వెల్లడించిన అంశాలనే సిట్ అధికారులు మరోసారి స్పష్టంగా అడిగారని తెలిపారు. తనకు తెలిసిన ప్రతీ విషయం ఎలాంటి మార్పులు లేకుండా స్పష్టంగా చెప్పానన్నారు. ముఖ్యంగా ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావు ఇచ్చిన వాంగ్మూలాన్ని క్రాస్ చెక్ చేసుకునేందుకే తనను మరోసారి పిలిపించినట్లు వెల్లడించారు.
ఈ సందర్భంగా సిట్ అధికారులు తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన డేటాను తన ముందే ఉంచారని మస్తాన్ చెప్పారు. ఆ డేటా ప్రకారం 2020 నుంచే తన రెండు ఫోన్లు ట్యాప్ అయ్యాయని అధికారులు వివరించినట్లు తెలిపారు. దీనితో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎంత లోతుగా, పద్ధతిగా జరిగిందన్న విషయం స్పష్టమవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.
ఇక ఈ కేసులో సిట్ ఉన్నత స్థాయి అధికారులతో దర్యాప్తు చేపడుతోందని, ముఖ్యమైన సాక్షులందరినీ విచారిస్తున్నట్లు మస్తాన్ తెలిపారు. అందువల్లే దర్యాప్తు ముగింపు దశకు చేరుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. అవసరమైతే మరోసారి విచారణకు పిలిచే అవకాశముందని, వారం రోజుల్లో మళ్లీ నోటీసులు రావచ్చని కూడా సూచించారు.
మొత్తంగా ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే ఒక తుది నిర్ణయానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆరా మస్తాన్ వ్యాఖ్యానించారు.

## బెంగళూరు మెట్రోలో లైంగిక వేధింపులు.. వేధించి నవ్వుతూ నిలబడ్డ నిందితుడు!

టెక్ సిటీ బెంగళూరులోని 'నమ్మ మెట్రో'లో ఓ యువతికి దారుణమైన అనుభవం ఎదురైంది. రద్దీగా ఉన్న మెట్రో రైలులో ఓ వ్యక్తి తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, పైగా తాను నిలదీసినప్పుడు ఏమాత్రం పశ్చాత్తాపం లేకుండా నవ్వుతూ నిలబడ్డాడని 25 ఏళ్ల యువతి ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనకు సంబంధించి నిందితుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించినప్పటికీ, వారు కేవలం హెచ్చరిక జారీ చేసి వదిలివేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది.వివరాల్లోకి వెళితే, ఈ ఘటన డిసెంబర్ 24న జరిగింది. విధానసౌధ మెట్రో స్టేషన్‌లో బాధితురాలు రైలు ఎక్కింది. కోచ్ ప్రయాణికులతో కిక్కిరిసి ఉండటంతో, ఇదే అదునుగా భావించిన ఓ వ్యక్తి ఆమెను అసభ్యంగా తాకుతూ వేధించాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన యువతి, ధైర్యం చేసి అతడిని గట్టిగా నిలదీసింది. అయితే, ఆ వ్యక్తి ఏమాత్రం భయపడకుండా, తప్పు చేశానన్న భావన లేకుండా "నవ్వుతూనే ఉన్నాడు" అని బాధితురాలు వాపోయింది.
వెంటనే అప్రమత్తమైన ఆమె, తర్వాతి స్టేషన్‌లో మెట్రో భద్రతా సిబ్బందికి ఫిర్యాదు చేసింది. వారు వేగంగా స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకుని, ఉప్పర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అయితే, పోలీసులు ఈ ఘటనపై ఎఫ్‌ఐఆర్ (ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్) నమోదు చేయకుండా,



నాన్-కాగ్నిజబుల్ రిపోర్ట్ (%చీజ=%) నమోదు చేశారు. దీని కారణంగా నిందితుడిని అరెస్ట్ చేసే అధికారం లేకపోవడంతో, అతడికి గట్టి హెచ్చరిక జారీ చేసి పంపించివేశారు. "ప్రాథమిక విచారణ జరిపామని, భవిష్యత్తులో ఇలాంటి ప్రవర్తన పునరావృతం చేయవద్దని నిందితుడికి గట్టి వార్నింగ్ ఇచ్చి విడుదల చేశాం" అని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటన రెండు రోజుల తర్వాత వెలుగులోకి రావడంతో సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మహిళల భద్రత విషయంలో పోలీసుల వైఖరిని, నిందితుడి నిర్లక్ష్యపూరిత ప్రవర్తనను నెటిజన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. కేవలం హెచ్చరికతో వదిలేస్తే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతాయని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, బీఎంఆర్‌సీఎల్ అధికారులు కోచ్‌లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించే అవకాశం ఉంది.

# బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్..

- మొదటి పేజి తరువాయి

బలపర్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారని అన్నారు. దీంతో కేసీఆర్ గుండెల్లో గుబులు మొదలైందని ఎద్దేవా చేశారు. ఓటమిని భరించలేక తోలు తీస్తా అని కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలకు దిగుతున్నారని అన్నారు.

**మంత్రి వివేక్ వెంకటస్వామి కామెంట్స్ :**

కేసీఆర్ తనను గెలిపించిన గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోలేదు కానీ తోలు తీస్తాడంట
గతానికంటే ఎక్కువగా దుబ్బాక లో 56 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది
సిద్దిపేటలో సర్పంచ్ క్యాండిడేట్ దొరకడమే కష్టంగా ఉండేది.. కానీ ఇప్పుడు ప్రతి స్థానంలో అభ్యర్థిని పెట్టాం కొన్ని గెలిచాం
కార్యకర్తల కష్టం వల్లే ఇన్ని స్థానాలు గెలుపొందాం
ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పథకాలపై ప్రజలలో మంచి స్పందన ఉంది
పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి వారి కష్టాలు, సమస్యలు తెలుసుకోండి
అప్పుడే నాయకుడికి ప్రజలకు మధ్య బాండింగ్ ఏర్పడుతుంది
ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎక్కువ నిధులు , ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వమని ముఖ్యమంత్రి కోరాను
జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు బలం లేదు అన్నారు.. ఇరవై వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందాం
గెలిచిన సర్పంచులందరినీ ముఖ్యమంత్రితో కలిపిస్తా
మీ శ్రమ గొప్పది.. కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ సర్పంచ్ ఎన్నికల్లో చూపించారు

# చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్...

- మొదటి పేజి తరువాయి

కంటెంట్ చూడకుండా నిరోధించేలా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయాలని కోరారు.
పిటిషనర్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, అశ్లీల కంటెంట్‌ను నియంత్రించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. అయితే, ఇది కేవలం ఒక సూచన మాత్రమేనని, కచ్చితమైన ఆదేశం కాదని స్పష్టం చేసింది. అంతకంటే ముందుగా 16 ఏళ్ల లోపు పిల్లలను సోషల్ మీడియాకు పూర్తిగా దూరం చేసేలా చట్టం తీసుకురావడంపై కేంద్రం దృష్టి పెట్టాలని సూచించింది. అలాంటి చట్టం అమల్లోకి వచ్చేలోపు, ఈ అంశంపై చిన్నారులు, వారి తల్లిదండ్రుల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, బాలల హక్కుల కమిషన్‌లను ఆదేశించింది.ఇటీవల ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఖాతాలు తెరవడాన్ని నిషేధిస్తూ చట్టం చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధిస్తారు. ఈ నేపథ్యంలోనే మద్రాస్ హైకోర్టు ఈ తరహా చట్టాన్ని పరిశీలించాలని కేంద్రానికి సూచించడం గమనార్హం.

## హెచ్-1బీ వీసా కష్టాలు

# అమెరికా ముందు భారత్ ఆందోళన

- మొదటి పేజి తరువాయి

తీసుకువెళ్ళినట్లు ఆయన వెల్లడించారు. ఇది అమెరికా సార్వభౌమాధికార పరిధిలోని అంశమే అయినప్పటికీ, తమ ఆందోళనలను అమెరికాకు తెలియజేశామని ఆయన పేర్కొన్నారు.కెనడాలో గుండెపోటు కారణంగా భారత సంతతికి చెందిన వ్యక్తి ఇటీవల మరణించిన ఘటనపై కూడా భారత్ స్పందించింది. మృతుడు భారత సంతతికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, అతనికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఈ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతి నొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ, చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి వచ్చిందని, దీని కారణంగానే తన భర్త ప్రాణాలు కోల్పోయాడని మృతుడి భార్య ఆరోపించారు.

# అయోధ్యలో కొరియా రాణి విగ్రహం... కారణం ఇదే...!


**అయోధ్యలో కొరియా రాణి సురి రత్న కాంస్య విగ్రహం ఆవిష్కరణ**

**2000 ఏళ్ల క్రితం అయోధ్య నుంచి కొరియా వెళ్లిన యువరాణి కథ**

**సరయూ నది ఒడ్డున రాణి గౌరవార్థం స్మారక పార్కు నిర్మాణం**

**తమ పూర్వీకులు అయోధ్య వారని నమ్మే 60 లక్షల మంది కొరియన్లు**

**భారత్, దక్షిణ కొరియా మధ్య సాంస్కృతిక బంధానికి నిదర్శనం**



భారత్, దక్షిణ కొరియాల మధ్య ఉన్న పురాతన సాంస్కృతిక బంధానికి ప్రతీకగా అయోధ్యలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్యలో, కొరియా రాణి హెయో హ్వాంగ్-ఓక్ (సురిరత్న) కాంస్య విగ్రహాన్ని ఇటీవల ఆవిష్కరించారు. సుమారు 2000 ఏళ్ల క్రితం అయోధ్యకు చెందిన యువరాణి కొరియాకు వెళ్లి అక్కడి రాజును వివాహమాడారనే చారిత్రక విశ్వాసానికి గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

**ఎవరీ సురి రత్న?**

కొరియన్ ఇతిహాసాల ప్రకారం, క్రీ.శ. 48లో అయోధ్య రాజు తన కుమార్తె సురి రత్నను, దైవాజ్ఞ మేరకు సముద్ర మార్గంలో కొరియాకు పంపారు. అక్కడ ఆమె గయ సామ్రాజ్య స్థాపకుడైన రాజు కిమ్ సురోను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు పది మంది సంతానం కలగగా, వారి వారసులనే నేడు దక్షిణ కొరియాలో 'కరక్' తెగగా పిలుస్తారు. సుమారు 60 లక్షల మంది ఉన్న ఈ తెగ ప్రజలు, తమ మూలాలు అయోధ్యలోనే ఉన్నాయని దృఢంగా విశ్వసిస్తారు.

**సరయూ తీరాన స్మారక చిహ్నం**

ఈ చారిత్రక అనుబంధాన్ని గౌరవిస్తూ 2001లోనే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, దక్షిణ కొరియాలోని గిమ్హే నగరం కలిసి సరయూ నది ఒడ్డున రాణి సురి రత్న పేరుతో ఒక స్మారక పార్కును నిర్మించాయి. కొరియా ప్రతినిధుల కోరిక మేరకు ఇటీవల ఈ పార్కును మరింత సుందరీకరించి, తాజాగా రాణి కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. 2018లో దక్షిణ కొరియా ప్రథమ మహిళ కిమ్ జంగ్-సూక్ భారత పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి ఈ పార్కు అభివృద్ధి పనులను ప్రారంభించడం గమనార్హం. ప్రతి ఏటా కరక్ తెగకు చెందిన వందలాది మంది కొరియన్లు అయోధ్యకు వచ్చి తమ పూర్వీకురాలిని స్మరించుకుంటారు. ఈ విగ్రహ ఏర్పాటుతో అయోధ్య, గిమ్హే నగరాల మధ్య ఉన్న 'సోదర' బంధం మరింత బలపడింది. ఈ పరిణామం రెండు దేశాల మధ్య కేవలం దౌత్యపరమైన సంబంధాలకే కాకుండా, చారిత్రక, సాంస్కృతిక బంధానికి నిలువుటద్దంగా నిలుస్తోంది.

## పట్టు పరిశ్రమ షెడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా.





**సి.కే న్యూస్ డిసెంబర్ 26 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**స్థానిక ధర్మసాగర్ మండల కేంద్రంలో పట్టు పరిశ్రమను ప్రోత్సహించే దిశగా కీలక అడుగు పడింది. శుక్రవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు చేయనున్న కొట్టే సుధాకర్ లెనిన్ సీనియర్ జర్నలిస్ట్ పట్టు పరిశ్రమ షెడ్డు పనులను ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, జిల్లా అధికారి వెంకన్నతో కలిసి ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా మాట్లాడుతూ,
ప్రభుత్వం ఎస్సీ వర్గాలకు 90 శాతం రాయితీతో పట్టు పరిశ్రమను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకుని పట్టు పరిశ్రమ వైపు అడుగులు వేయాలని కోరారు. పట్టు సాగు ద్వారా మంచి లాభాలు పొందవచ్చుని, రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగేందుకు, రైతులకు స్థిర ఆదాయం కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ధర్మసాగర్ మండలానికి వరంగా మారనుందని మండల రైతుల సద్విని చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు..

## పేదల కోసం, కార్మిక, కర్షకుల కోసం పోరాడే పార్టీయే సిపిఐ పార్టీ:ఉప్పల ముత్యాలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 26.**
వలిగొండ మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి జెండా ఎగరవేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య లు పాల్గొని ఈ సందర్భంగా సంయుక్తంగా మాట్లాడారు భారతదేశంలో 1925 ఆవిర్భవించి దేశ స్వతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రం కోసం దేశంలో ఉన్న కార్మికులు కర్షకులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తెలిపారు. నాటి నుండి నేటి వరకు పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అనేక పోరాట రూపకల్పన చేసింది సిపిఐ పార్టీ అని అన్నారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించడం ఒక్క సీపీఐకే దక్కుతుందని తెలిపారు. ప్రజల యొక్క సమస్యలను పోరాటాల ద్వారా సఫలీకృత విజయాలను తెస్తోందని ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కరించే దిశగా ఎన్నో పోరాటాలు చేసి ప్రజలకు న్యాయం చేకూర్చడం ఒక సిపిఐ మాత్రమేనని అన్నారు మతోన్మాద బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహిస్తామని నిరంతరం ప్రజల కోసం, వారి సమస్యల కోసం, పేద మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల కోసం, భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు వారి వెంట ఉండి, ఎన్నో ఉద్యమాలు చేసి, ప్రజల కోసం ప్రజలతో ఉండి పని చేసే పార్టీ మన భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పార్టీ దేశంలోనే వందేళ్లు చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, సిపిఐ పేదల కోసం,భూముల కోసం, భుక్తి విముక్తి కోసం, పోరాటాలు చేసి కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం త్యాగాలను చేసిన పార్టీ మన సిపిఐ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోలేపాక యాదయ్య, పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్, బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సిద్దాల సాయికుమార్, బొడిగ సుదర్శన్,పులిపలుపుల మల్లేశం, మచ్చ లక్ష్మీనారాయణ, సొప్పరి వెంకటేశం, ఎడవల్లి వేణు, ఆటో యూనియన్ నాయకులు ఎనుగుల ఉప్పలయ్య, సోమయ్య, సైదులు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# దోపిడీరహిత సమాజ నిర్మాణమే సీపీఐ లక్ష్యం

- జూలూరుపాడు లో ఘనంగా సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- పేదలకు అండగా ఉండేది ఎర్రజెండానే
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్



**సి కే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాతిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లో భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, అమూల్యమైన త్యాగాలు, వర్ణనాతీతమైన సమరశీల పోరాటాలు – ఉద్యమాలతో నిండిన మహోన్నతమైన చరిత్ర సీపీఐ అది అని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు.సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ జూలూరుపాడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్ కాలనీలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాను సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు ఎగురవేశారు ప్రధాన రహదారిపై వెంగన్నపాలెంగ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎర్రజెండాను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ఎగురవేశారు

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్. మాట్లాడుతూ వందేళ్ల ఘనమైన చరిత్రతో శత వార్షికోత్సవాలను సీపీఐ సముపార్జన చేసిందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నేటి, భావితరాలకు లెనినిజం,మార్క్సిజం సిద్ధాంతం – అధ్యయనం – ఆచరణ, వీరోచిత పోరాటాలు – ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమాలు అపారమైన త్యాగాలు – అనుభవాలు, ప్రజల ఆశాకిరణంగా ఎదుగుదల సంక్షోభాల ఆటుపోట్లు విజయాలు పరాజయాలు, దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఉత్తేజాన్ని నింపడం డీలాపడడం, పెరగడం – తగ్గడం, ఉద్యమం ఎత్తుపల్లాలు, కమ్యూనిస్టు నైతికతను బోధించే వర్గపోరాటల చరిత్ర అని అన్నారు. సమాజ మార్పు కోసం ఉద్యమించే ఉద్యమకారులకు సీపీఐ మార్గదర్శకంగా నిలిచిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలస పాలనపై కన్నెర్రజేస్తూ, దోపిడీరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, ఎర్రజెండాను సమున్నతంగా ఎగరేస్తూ, ఆవిర్భవించిన పార్టీ సీపీఐ అని అన్నారు.

కానీ నేడు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాచరికపు విధానాలను అవలంభిస్తుందన్నారు. రాజ్యాంగంను మార్చి మనువాద భావజాలాన్ని దేశంపై రుద్దడానికి ప్రయత్నం చేస్తుందన్నారు.దేశంలోని ప్రజలందరినీ కులాలు, మతాలకు అతీతంగా సంఘటిత పర్చడానికి సీపీఐ అహర్నిశలు ప్రజలవైపు నిలుస్తుందన్నారు. అందుకే దేశంలో ప్రత్యామ్నాయం దిశగా సీపీఐ అడుగులు వేస్తున్నామన్నారు.సమ సమాజ స్థాపన,సోషలిజం స్థాపనే సీపీఐ లక్ష్యమన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా సీపీఐ నాయకులు ఎల్లంకి మధు గుడిమెట్ల సీతయ్య చెరుకుమల్ల రాజేశ్వరరావు గుండె పిన్ని మధు. కొండా వీరయ్య దేవినేని రాము బరగడ రమేష్ పత్తిపాటి మహేష్ బడుగు వీరస్వామి దర్శనాన్ని లక్ష్మీనారాయణ కాశీ మల్ల శంకర్ పసుపులేటి పవన్ భాస్కర్ చీమకుర్తి సంతోష్ వెంకటప్పయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## యూరియా పంపిణీ కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ కొమ్ము ప్రభు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాగులవంచ వారిచే మండలపరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో యూరియా పంపిణీ కేంద్రాన్ని సర్పంచ్ కొమ్ము ప్రభు ప్రారంభించారు.ఈ సందరరేగా
పి ఏ సి ఎస్ నాగులవంచ సి ఈ ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు ఇబ్బంది పడకుండా గ్రామంలోనే పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము ప్రభు,నాగులవంచ సొసైటి మాజీ అధ్యక్షులు నల్లమోతు శేషగిరి రావు,
తిర్లాపురం సర్పంచ్ వీరబాబు,డైరెక్టర్లు ఆళ్ల శ్రీనివాసరావు,నాదెండ్ల వెంకటరత్నం గ్రామరైతులు నరేశ్ బాబు,బద్రి కాశి, గోగుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## మొరిపిరాల సర్పంచ్ ధనమ్మకు రజక సహకార సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆత్మకూరు(ఎం) మండలంలోని మొరిపిరాల గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన ఆంబోజు ధనమ్మ శంకరయ్య దంపతులను శుక్రవారం ఆత్మకూరు(ఎం) రజక సహకార సంఘం ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు ఎలిమినేటి బుచ్చయ్య, నరసింహ, సత్యనారాయణ, తో పాటు నగేష్, ఎలేందర్,స్వామి, వెంకటేష్, నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుల లక్ష్మయ్యకు10.000 ఆర్థిక సాయం అందజేసిన పొద్దుటూరు మాజీ సర్పంచ్ పుల్లయ్య



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ప్రొద్దుటూరు గ్రామవాసి నిరుపేద క్రీ: శే శ్రీ ఎర్ర నాగుల లక్ష్మయ్య ( మంగళి లక్ష్మయ్య ) కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో హఠాస్మరణం చెందినారు వారి కుటుంబ దీనవస్థను తెలుసుకున్న ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య సహ ృదయంతో చలించి తక్షణ ఆర్థిక సహాయంగా పదివేల ( 10.000 ) రూపాయలను శ్రీ ఎర్ర నాగుల లక్ష్మయ్య భార్య గారైన శ్రీ ఎర్ర నాగుల సుశీల కి ప్రొద్దుటూరు గ్రామ
నూతన సర్పంచ్ న శ్రీ మొగిలి క ృష?య్య ద్వారా అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ రాచ బంటి కొండల రావు శ్రీ చల్లా నవీన్ శ్రీ తూములూరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## మోడ్రన్ కబడ్డీ జిల్లా జట్టుకు క్రీడా దుస్తులను పంపిణీ కార్యక్రమం

- స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్
- మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులు ప్రతి కంఠం పూర?చందర్ రాజు

**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)పట్టణంలో మోడ్రన్ కబడ్డీ జిల్లా జట్టుకు స్థానిక సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గారు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులు ప్రతికంఠం పూర?చందర్ రాజు,మాజీ ఎంపీటీసీ యాస కవితఇంద్రారెడ్డి,ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీక ృష? పాల్గొన్నారు.వార్డు సభ్యులు గడ్డం సతీష్,ఎండి అజీముద్దీన్,మజ్జిగ రాంబాబు,పిఈటి



ఉప్పలయ్య,నాతి రాము,బూడిద సాయి తదితరులు హాజరయ్యారు.

## నమ్ముకున్న వాళ్లకు వెన్నెముక ఆయన.

- ముద్దసాని లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 26.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో మాజీ సర్పంచి ముద్దసాని నరసింహారెడ్డి గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామ కమిటీ నిర్ణయం మేరకు పెద్దల సమక్షంలో కుటుంబ ఆచరణతో ముదసాని నరసింహ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ గ్రామపంచాయతీ దగ్గర ఏర్పాటు చేసినారు.
గ్రామ పెద్దలు గ్రామ అభివృద్ధి ప్రదాత ముద్దసాని లక్ష్మారెడ్డి చేతుల మీదగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినారు. విగ్రహానికి
డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి పూలమాలవేసి ఘనంగా వర్ధంతి నిర్వహించినారు.
ఈ కార్యక్రమంలో మీడియాతో మామిడి సత్తిరెడ్డి మామిడి వెంకటరెడ్డి పాశం సత్తిరెడ్డి మల్లేశం నరసింహ మరియు వారి అభిమానులు మాట్లాడుతూ.
నిస్వార్థ సేవ చేసిన ముద్దసాని నరసింహారెడ్డి అడుగుజాడలో ఈరోజు యువకులు గ్రామ పెద్దలు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయన చేసిన సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రేసు బుచ్చిరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ సినిమాల సత్తిరెడ్డి పబ్బు ఎల్లయ్య గౌడ్ బోల శ్రీనివాస్ జక్క జంగారెడ్డి గ్రామ పెద్దలు యూత్ సభ్యులు బజరంగ యూత్ సభ్యులు గ్రామంలో ఉన్న యూత్ సభ్యులు అందరూ పాల్గొన్నారు

# కేవల్ కిషన్ ఆశయాలు నెరవేర్చాలి



ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్

**డిసెంబర్ 26 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట / కేవల్ కిషన్ ఆశయాల కోసం ఉద్యమించాలని, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు, చేగుంట మండలం పొలంపల్లి గ్రామ శివారులో ఉన్న ఆయన సమాధి వద్ద 65 వ వర్ధంతి పురస్కరించుకొని అయన సమాధికి పూల మలవెసి నివాళులు అర్పించారు,
ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ కేవల్ కిషన్ పేద ప్రజల హక్కుల కోసం, పోరాటం చేసారు అని. భూస్వాముల గుండెల్లో దడ పుట్టించి, రైతుల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు కామ్రేడ్ కేవలం కిషన్ ముదిరాజ్ అని అన్నారు ,
ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్యదర్శి,జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు, మండలం ఉన్న వివిధ గ్రామ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెంత కాలం.. మీ నిర్లక్ష్యం..?

- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించలేని అసమర్థ ప్రభుత్వం
- ముగ్గురు మంత్రుల ఇలాఖాలోనే జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం
- బిజెపి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు



**సి కె న్యూస్ ప్రతినిధి:** జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలోనే పెట్టిందని, అదేవిధంగా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని స్పష్టమైన హామీలు గుప్పించి మూడు సంవత్సరాలు అవుతున్న ఇంకా జర్నలిస్టులను మోసం చేస్తూనే ఉన్నారని, ఇంకెంతకాలం మీ నిర్లక్ష్యం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదముద్ర, ప్రత్యేక జీవో, సిసిఎల్ అనుమతితో ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకోసం కేటాయించిన 23.02 ఎకరాల స్థలాన్ని అప్పగించేందుకు సిద్ధపడ్డ కలెక్టర్ ను కూడా ఆపిన అసమర్ధ ప్రభుత్వం అని అన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఇకపై రాజీలేని పోరాటమే శరణ్యమని, మీ ఈ పోరాటంలో బీజేపీ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు స్పష్టం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్%-%2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణలతో పాటు జిల్లా నాయకులు వారి స్వగృహంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి, ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ - 2843) జిల్లా నాయకత్వానికి ఆయన అభినందనలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఇళ్ల స్థలాల అంశంలో కొనసాగుతున్న నిర్లక్ష్య వైఖరి తీవ్రమైన ఆవేదన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు.

ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో క్యాబినెట్ ఆమోదంతో, ప్రత్యేక జీవో 147 ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల ప్రభుత్వ భూమిని ఈరోజు వరకు పంపిణీ చేయలేకపోవడం పాలకుల ఘోర వైఫల్యమే కాకుండా, జర్నలిస్టుల పట్ల చూపుతున్న స్పష్టమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని దేవకి వాసుదేవరావు తీవ్రంగా విమర్శించారు. ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర కేబినెట్‌లో ఉన్నప్పటికీ, వారి ఇలాఖాలోనే రెండు దశాబ్దాల కాలంగా పోరాటం చేస్తున్న నాలుగో స్తంభానికి న్యాయం జరగకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. జీవోతో విధానపరమైన అనుమతి ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా, ఒక్క జర్నలిస్టు పేరు మీద కూడా ఓక పట్టా కూడా జారీ కాలేదని ,ఈ విషయంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. 'జీవో ఉంది, భూమి ఉంది, అర్హత ఉంది. అయినా జర్నలిస్టులు రోడ్డుపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?' అని ఆయన నిలదీశారు. జర్నలిస్టుల భూమిని ఆక్రమించేందుకు ఎవరైనా కుట్ర పన్నారా? అనే అనుమానాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు. ఇలాంటిదే జరిగితే ఈ విషయాన్ని ఎండగడతామని హెచ్చరించారు.

ఖమ్మం జర్నలిస్టుల భూమి పంపిణీ విషయంలో అధికారులు హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ కేసులో వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ఖమ్మం జర్నలిస్టులకు వర్తించదని రెవిన్యూ అధికారులు, న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నా ఎందుకు

జర్నలిస్టులను మభ్యపెడుతున్నారని దేవకి వాసుదేవరావు ప్రశ్నించారు. సంబంధంలేని తీర్పును అడ్డు పెట్టుకుని ఖమ్మం జర్నలిస్టుల సంక్షేమ అంశాన్ని అడ్డు కోవడం

న్యాయబద్ధం కాదని, కలెక్టర్ కు ఒక్కమాట చెబితే పనయ్యే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ పై మభ్యపెట్టడమేమిటని ఘాటుగా వ్యాఖ్యానించారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి శత్రువులు కాదని, ప్రజల గొంతుకగా పనిచేసే బాధ్యతాయుత వర్గమని దేవకి వాసుదేవరావు స్పష్టం చేశారు. అలాంటి వర్గాన్ని గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఒకేలా నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. జీవో ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల భూమిని అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు వెంటనే అప్పగించేంతవరకు బీజేపీ మౌనంగా ఉండబోదని, అవసరమైతే జర్నలిస్టుల ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన తేల్చిచెప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటం వ్యక్తిగత సమస్య కాదని, ఇది వృత్తి గౌరవం, భద్రతకు సంబంధించిన మౌలిక హక్కుల ఉద్యమమని పేర్కొంటూ, మంత్రులు తక్షణమే స్పందించి తమ ఇలాఖాలోనే న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, టిబిజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, జిల్లా నాయకులు ఎలుగోటి వెంకట్, కప్పల మధు, కందరబోయిన నాగకృష్ణ, షేక్ సోందుమియా, మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతామని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు.

# 100 సంవత్సరాలు ప్రజల గుండెల్లో....

- మరో వందేళ్లయినా ప్రజాక్షేత్రంలోనే...
- ఈ దేశంలో శతవసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ...
- సమ సమాజం, సమానత్వమే ఏకైక ఏజెండా....
- జనవరి 18న ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ...
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా....
- జిల్లాలో ఘనంగా సిపిఐ శతవసంత వేడుక....
- కొత్తగూడెం కేంద్రంలో భారీ ర్యాలీ, జెండా ఆవిష్కరణలు....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26,** ఈ దేశంలో శత వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలు కోసం పోరాటాలు సాగించిందని, రానున్న మరో వందేళ్లు కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా క్షేత్రంలో మనగలమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావడంతో జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్, పోస్టాఫీస్ సెంటర్లో సాబీర్ పాషా అరుణ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వేలాది మందితో భారీ ర్యాలీ జరిగింది. ఓల్డ్ డిపో సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సూపర్బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటరు చేరుకుంది. ఆ సెంటర్లో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం హమీల వర్కర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఎగురవేశారు. అనంతరం పాషా మాట్లాడుతూ 1925లో కాన్పూరులో ఆవిర్భవించిన సిపిఐ నేటితో శంత వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. భారతజాతీయ స్వతంత్రోధ్యమంలో సైతం తనదైన పాత్రపోషించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిందని, భరతమాతను బానిస సంకెళ్ల నుండి విముక్తి చేసేందుకు సిపిఐకి చెందిన ఎందరో యువ కిషోరాలు రక్తతర్పణం చేశారని, చెల్లా చెదురుగా ఉన్న ఆస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. పెత్తందారీ, జమిందారీ విధానాలను రూపు మాపేందుకు కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు అజరామరమని అన్నారు. నాటి నుండి నేటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా నిలుస్తోందని, పీడత ప్రజల విముక్తి కోసం పుట్టుకొచ్చున్న సిపిఐ వారి పక్షాన నిరంతరం పోరాడుతోందని, లక్షలాది ఎకరాల భూములను పేదలకు వంచిందని తెలిపారు. అంతరాలు లేని సమాజమే సిపిఐ ధ్యేయమని, సంపదన కొందరి చేతుల్లో నిక్షిప్తమై ఉండటం కాదని, ఆ నంద అందరికీ సమానంగా పంచబడాలనేదే సిపిఐ ఏకైక లక్ష్యమని, సమానత్వం, సమ సమాజ స్థాపనకు ఎంతటి త్యాగాలకైనా వెనకడుగు వేసేది లేదన్నారు. దేశంలో మతం పోకడలకు అడ్డుకట్ట వేసేందుకు సిపిఐ ముందుకు సాగుతుందని, మతం, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధిపొందేందుకు చూస్తున్న ఛాందన వాదులకు త్వరలోనే బుద్ధి చెబుతామన్నారు. పాలకులు ప్రజలకిచ్చిన హామీలను నిలుపుకోవాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురుకాక తప్పదన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరాటం చేసి విజయతీరాలకు చేరిందని, సిపిఐని నిలువరించాలని ప్రయత్నించిన వారికి నిరాశే మిగిలిందని చెప్పారు. ఎర్రజెండా వనై పోయిందని కారుకూతలు కూసే వారికి గ్రామపంచాయితీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టని, సిపిఐని లేకుండా చేద్దామని చూసిన అనేక పార్టీలు కాల గర్భంలో కలిసిపోయాయని గుర్తుచేశారు. అధికారం, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, ప్రజలను నమ్మించి మోసంచేసే పాలకులను నిలదీస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతటి ఉద్యమానికైనా, త్యాగానికైనా వెనుకాడబోమని చెప్పారు. జనవరి 18న ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ 5 లక్షల మందితో జరగనుందని, ఆ సభకు ప్రపంచ దేశాల నుండి అనేక మంది తరలివస్తున్నట్లు చెప్పారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలను తరలించేందుకు నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళీ, జి వీరస్వామి, కందుల భాస్కర్, ఫయూమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ధీటి లక్ష్మీపతి, గెద్దాడ నగేష్, మునిగడప వెంకన్న, నెరేళ్ల రమేష్, మ్యూనిగడప పద్మ, పోలమూరి శ్రీను, రత్నకుమారి, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నూతన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్గొండ లో యాదవ సంఘం, బి సి సంఘం అధ్వర్యములో నిరసన .



**నల్గొండ జిల్లా సికె న్యూస్ ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ నల్గొండ పార్లమెంట్ కో కన్వినర్ పిల్లి రామరాజు యాదవ్ పై గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో నాగం వర్షిత్ రెడ్డి మరియు అతని అనుచరులు దాడి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఉదయం నల్లగొండ పట్టణ స్థానిక గడియారం సెంటర్లో యాదవ సంఘం మరియు బిసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పాల్గొని మాట్లాడారు. యాదవులపై దాడి చేస్తే సహించేది లేదని వెంటనే బిజెపి అదిష్టానం జిల్లా అధ్యక్ష పదవి నుండి నాగం వర్షిత్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు, దుడుకు లక్ష్మీనారాయణ, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్,మాట్లాడుతూ.. నాగం వర్షిత్ రెడ్డి పిల్లి రామరాజు యాదవ్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన లో .. వర్షిత్ రెడ్డి ఫ్లెక్సీలను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మిర్యాల యాదగిరి, బీసీ జేఏసీ నాయకులు గజ్జి అజయ్ యాదవ్, అల్లి వేణు యాదవ్, నరేష్ గౌడ్, రేణుక, లక్ష్మి, గట్టిగొర్ల సత్యనారాయణ యాదవ్

యాదవ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్, గుండబోయిన సురేష్ యాదవ్, కుంటి గొర్ల లింగయ్య యాదవ్, బత్తుల నరేష్ యాదవ్, దొంద మల్లేష్ యాదవ్ పేరం మల్లేష్ యాదవ్ లతో పాటు ఎస్సీ,ఎస్టీ మరియు బీసీ సంఘాల నాయకులు బడుగు బలహీన వర్గాలకు నాయకులు విద్యార్థి సంఘాల, మహిళ సంఘాల నాయకులు పెద్ద ఎత్తునా పాల్గొని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.

# ఫరెవర్ మిస్ టీన్ తెలంగాణ'గా ప్రీతి యాదవ్.

- జైపూర్‌లో మెరిసిన తెలుగు తేజం...
- భద్రాచలం పట్టణానికి చెందిన ప్రీతి యాదవ్...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26,** రాజస్థాన్ వేదికగా జరిగిన ప్రతిష్ఠాత్మక మిస్ టీన్ ఇండియా' గ్రాండ్ ఫినాలేలో తెలంగాణ అమ్మాయి ప్రీతి యాదవ్ తన ప్రతిభతో ఆకట్టుకుంది. ఈ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఆమె, ఫరెవర్ మిస్ టీన్ తెలంగాణ' కిరీటాన్ని కైవసం చేసుకుని రాష్ట్ర కీర్తిని చాటింది. ఈ పోటీల కోసం దేశం నలుమూలల నుండి దాదాపు 10,000 మంది యువతులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఎంతో మంది పోటీదారుల మధ్య జరిగిన వివిధ వడపోత దశలను దాటుకుని, తుది పోరులో ప్రీతి యాదవ్ విజేతగా నిలిచింది. జైపూర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ గ్రాండ్ ఫినాలేలో, మోడలింగ్ రంగంలోని ప్రముఖులు మరియు న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు. ఆత్మ విశ్వాసం, వ్యక్తిత్వం మరియు తెలివితేటలతో న్యాయనిర్ణేతలను మెప్పించిన ప్రీతి, తెలంగాణ ప్రతినిధిగా టైటిల్ గెలుచుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కలలు కనడం మాత్రమే కాదు, వాటిని నిజం చేసుకోవడానికి పడే శ్రమ ముఖ్యం" అని నిరూపిస్తూ ప్రీతి యాదవ్ ఈ ఘనత సాధించింది.

# చెంగల ముత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హోథిరాం నాయక్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంజూలూరుపాడు మండలం కేంద్రంలోని కాకర్ల గ్రామానికి చెందిన చెంగల ముత్తయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని ఆయన భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాని ఓదార్చిన కాకర్ల మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నెకంటి సతీష్ కుమార్

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు %వీ్రూ% ప్రధాన కార్యదర్శులు చెంగల గురునాథం జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జిడుగు రాఘవ, చెరుకుమల్లి నవీన్,పాతర్లపాటి వెంకయ్య, చెంగల నాగేష్,మిరియాల ఫ్రాన్సిస్, కిన్నెరా దేవయ్య,మిరియాల వెంకన్న, సొబ్బన్ని లాలయ్య, చెంగల కృష్ణారావు, మిరియాల చిన్న వెంకన్న నాగరాజు, గోపి,ఇడుపుల నర్సింహా రావు,ఉదారి రాము, చీమలపాటి రామకృష్ణ,మంద రమేష్ గోపయ్య,అన్నపురెడ్డి పుల్లారావు మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు....

# సిపిఐ జెండా ఆవిష్కరణ

- శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు )




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు నభకు చింతకాని మండల వ్యాప్తంగా విరివిగా ప్రజలు హాజరై విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏవూరి రవీంద్రబాబు పిలుపునిచ్చారు. సిపిఐ నూరు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం చింతకాని మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాగిలిగొండ సర్పంచ్ ఏవూరి పద్మ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రవీంద్రబాబు మాట్లాడుతూ భారతదేశ గడ్డపై సిపిఐకి వందేండ్లన్నారు. దీనికి గుర్తుగా శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. వందేండ్ల మహా ప్రస్థానంలో నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. ఏ పార్టీకి లేని మన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. భూస్వాముల చెరనుండి లక్షలాది ఎకరాల భూములను స్వాధీనం చేసుకుని పేదలకు వంచిపెట్టిన మన చరితను లిఖించుకున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు చింతకాని మండలం నుంచి అన్ని వర్గాల ప్రజలు అదిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలం నుండి పురుషులు రెడ్ షర్ట్స్, మహిళలు చీరలతో, డప్పు కోలాట నృత్యాలతో భారీగా ఖమ్మం తరలిరావాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ నభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, కూచివుడి రవి, మండల కార్యదర్శి దూనరి గోపాలరావు, నహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, నాగిలిగొండ నర్పంచ్ ఏవూరి వద్మ, మండల కమిటీ సభ్యులు తాళ్లూరి యాదగిరి, గోగుల ఆది, షేక్ దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి కలెక్టరేట్ జర్నలిస్టుల ధర్నా జయప్రదం చేయండి..

- అక్రిడేషన్ జీవో 252ను సవరించాలి..
- ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ..



రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం సి.కె న్యూస్ జర్నలిస్టుల అక్రిడేషన్ జీవో 252ను సవరించాలని కోరుతూ టి.యు.డబ్ల్యూ.జే – హెచ్,143 పిలుపుమేరకు ఈనెల 27న చేపట్టనున్న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా జయప్రదం చేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టి.యు.డబ్ల్యూ.జే – హెచ్,143 అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం 9:30 గంటల వరకు జర్నలిస్టులందరూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన జర్నలిస్టు అక్రిడేషన్ జీవో 252ను నిరసిస్తూ ధర్నా చేపడం జరుగుతుందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టుల జంగ్ సైరన్ పేరిట చలో కలెక్టరేట్ నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని జర్నలిస్టులను కోరారు. రాష్ట్ర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు

## క్రిస్మస్ కానుకల పంపిణీ...

- జక్కిడి ట్రస్ట్ వ్యవస్థాపకులు జక్కిడి రఘువీర్ రెడ్డి..



రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ సి.కె న్యూస్ క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు జక్కిడి రఘువీర్ రెడ్డి లెక్చరర్స్ కాలనీ డివిజన్, మన్సూరాబాద్ డివిజన్, జీఎస్ఐ డివిజన్ పరిధిలోని పలు చర్చిలలో జరిగిన క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మూడు డివిజన్ల పరిధిలోని అన్ని చర్చిలలో జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ప్రత్యేకంగా తయారు చేసిన క్రిస్మస్ కానుకలను క్రైస్తవ సోదర సోదరీమణులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు రెండు వేల కుటుంబాలకు క్రిస్మస్ కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా జక్కిడి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ, రెండు వేల కుటుంబాలకు కానుకలు అందించే అవకాశం కల్పించినందుకు ప్రభువుకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సహకరించిన మూడు డివిజన్ల చర్చి పెద్దలు, పాస్టర్లు, మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పాపకొల్లు గ్రామంలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి.

ఘనంగా నివాళులర్పించిన మున్నూరు కాపు గ్రామ ప్రజలు మరియు అభిమానులు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 26,జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా సమస్యల పోరాటానికి తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు శ్రీ వంగవీటి మోహన్ రంగా గారి 37 వర్ధంతి సందర్భంగా పాపకొల్లు బొడ్రాయి సెంటర్ నందు ఘనంగా నివాళులర్పించిన పాపకొల్లు మున్నూరు కాపు సోదరీ సోదరీమణులు మహనీయుడికి వర్ధంతి స్మరించుకుంటూ నివాళులు అర్పించారు భవిష్యత్తులో ఆయన విగ్రహాన్ని పాపకొల్లు ఆవిష్కరించుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సోదరీ సోదరీమణులు అభిమానులు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## విజయశ్రీ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం...

సి.కె న్యూస్ మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని విజయశ్రీ కాలనీలో సుమారు 34 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ వాసుల ఐక్యత, సమిష్టి ఆలోచనల వల్లే ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం సాధ్యమైందన్నారు. తమ అవసరాలను ఏకగ్రీవంగా ముందుకు తీసుకువచ్చి అభివృద్ధి కోసం చొరవ చూపిన కాలనీ ప్రజలను ఆయన అభినందించారు. కాలనీ ప్రజల విజ్ఞప్తికి స్పందించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ హాల్ ద్వారా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయశ్రీ కాలనీ అధ్యక్షులు, సంక్షేమ సంఘం సభ్యులు, డివిజన్ మాజీ కార్పొరేటర్, మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# 100 సంవత్సరాల ప్రస్తానాన్ని పూర్తి చేసుకున్న కమ్యూనిస్టు పార్టీ

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా బంధ పార్టీ మండల కార్యదర్శి బానోతు ధర్మ




సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథీరాం నాయక్ : భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలంలోని అన్నారు పాడు గ్రామమునందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా, ఆధ్వర్యంలో పార్టీ మండల కార్యదర్శి భానోతుధర్మ అధ్యక్షతన జూలూరుపాడు మండలం అన్నారు పాడు గ్రామంలో జెండా ఆవిష్కరణ చేశారు.

భారతదేశంలో శ్రామిక పీడిత వర్గాల విముక్తి కోసం సోషలిజం స్థాపన లక్ష్యంతో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా అన్నారు పాడు గ్రామంలో శుక్రవారం రోజున సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ జెండా ఎగరవేశారు . ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ.మాట్లాడుతూ నూరేళ్ల కమ్యూనిస్టు పార్టీ చరిత్ర ఎన్నో వీరోచిత పోరాటాలతో అలుపెరగని సైద్ధాంతికపోరాటాలతో నిండి ఉంది.

1925 డిసెంబర్ 26 నుండి 28 వరకు ఉత్తరప్రదేశ్ లోని కార్పూర్ లో జరిగిన మహాసభలలో దాదాపు 500 మంది ప్రతినిధులు పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీని లాంఛనంగా స్థాపించారు. ఈ సభలో పార్టీ కేంద్ర కార్యాలయం బొంబాయిలో ఉండాలని నిర్ణయించి సింగార వేలు ను అధ్యక్షుడుగా ఆజాద్ సాహితి ఉపాధ్యక్షుడిగా ఎస్.విఘాటి జానకీ ప్రసాద్ హెూటల్లు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. బొంబాయి కలకత్తా కాన్పూర్ మద్రాస్ లాహెూర్ లను ప్రొవిసియల్ కేంద్రాలుగా చేశారు. అయితే అంతకంటే ముందే 1920 అక్టోబర్ 17న తస్కెంట్లో ఎం ఎన్ రాయి బృందం లెనిన్ తో చర్చించి అనంతరం పార్టీ ఏర్పాటు ప్రకటించినప్పటికీ అది కొన్ని రహస్య కార్యకలాపాలకే పరిమితమైంది. ఆగ్లేయ ప్రభుత్వం 1924 లోనే కమ్యూనిస్టు బావ జాలంపై కాన్పూర్ కుట్ర కేసు బరాయించిన నేపథ్యంలో బహిరంగంగా ప్రజల్లో పని చేయాలని పార్టీ నిర్ణయించుకుంది.

బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి దేశాన్ని విముక్తి చేయడం ఉత్పత్తి సాధనాలు సమాజానికి చెందేలా కార్మిక కర్షక రిపబ్లిక్ ను స్థాపించడం పార్టీ ప్రధాన ఆశయంగా ప్రకటించుకుంది. స్వాతంత్రోద్యమంలో కమ్యూనిస్టులు అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారు. పెషావర్ మీరట్ కుట్ర కేసుల వంటి కఠిన నిర్బంధాలను బ్రిటిష్ వలసవాదుల నిషేధాన్ని ఎదుర్కొంటూనే ఉద్యమాన్ని నడిపారు. ముఖ్యంగా నిజాం నిరంకుశత్వం కు భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం తేబాగా బెంగాల్, వర్లి మహారాష్ట్ర, పునర్నిర్మాణ వాయిలార్ కేరళ పోరాటాలుభారత చరిత్రలో చెరగని ముద్ర వేశాయి.

1942 క్విట్ ఇండియా ఉద్యమం వంటి కొన్ని కీలక సందర్భాలలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల వాంఛలకు భిన్నంగా ఉండటంతో పార్టీ కొంత నష్టాన్ని చవిచూసింది. 1950 తర్వాత ప్రవేశించిన, మితవాద,అతివాద ధోరణుల ఫలితంగా, 1964లో పార్టీ చీలిపోయింది ఆ తర్వాత 1967 నక్సల్బరీ పోరాటం ధర్మిల 1969 లో చారు మజుధార్ నాయకత్వంలో సిపిఐ ఎంఎల్ ఏర్పడింది. అయితే వర్గ శత్రు నిర్మూలన వంటి అతివాద,దుస్సాయిక పద్ధతుల వల్ల ,విప్లవ శిబిరం అనేక గ్రూపులుగా విడిపోయి సైద్ధాంతిక పిడివాదంలో చిక్కుపోయింది. నేటిభారతంలో పెట్టుబడిదారీ విధానం, గ్లోబల్ కార్పొరేట్ సామ్రాజ్యం కొత్త రూపాల్లో ప్రజలను దోపిడీ చేస్తున్నాయి. మతోన్మాద ఫాసిజం,కుల వివక్ష, ఆర్థిక అణచివేతల, నుంచి ప్రజలను విముక్తి చేయడమే నేటి కమ్యూనిస్టుల ప్రథమ కర్తవ్యం అని రాజన్న అన్నారు ఈ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం అనుభవం నక్సల్బరీ శ్రీకాకుళ గోదావరి లోయ దండకారణ్య తదితర ఉద్యమాలను అనుభవం మనకు త్యాగాల దారినే కాదు, ఎన్నెన్నో గుణపాటాలను, వైఫల్యాలను పార్శ్వాలను అందించింది, ఈ అనుభవంతో భారత దేశంలో బలమైన ఐక్య విప్లవ కమ్యూనిస్టు పార్టీని సరైన సైదాంతిక రాజకీయ పునాదుల మీద నిర్మించడమే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ సీనియర్ మండల కార్యదర్శి బానోతు అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి తోటకూరి నరేష. పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి భాను జగదీష సేవియా బోజ్య వి కోటి యా వెంకన్న బి వీరన్న రాములు సేవ. మేఘ్య నాగేశ్వరావు దినేష్ కళ్యాణ్. తదితరులు పాల్గొన్నారు

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



డిసెంబర్ (26) సి.కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి. నారాయణఖేడ్ పట్టణం శ్రీ రామ మందిరం (అయ్యప్ప సేవ సమితి) ఆధ్వర్యంలో ఈనెల తేదీ : 28 ఆదివారం రోజున జరిగే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయగలరని శ్రీ రామ మందిర సన్నిధాన అయ్యప్ప గురు స్వామి కోస్గికర్ శివానంద్ గురు స్వామి గారి ఆధ్వర్యంలో జరగనుంది ఈ కార్యక్రమంలో గురు స్వామి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవలో భాగంగా గత ఐదు సంవత్సరాల నుండి శ్రీ రామ మందిర అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ఈ రక్తదాన శిబిరాన్ని యువతీ యువకులు ముందుకొచ్చి ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో మల్లు పటేల్ గురు స్వామి, మధుసూదన్ రెడ్డి గురుస్వామి, డి ఓం ప్రకాష్ గురు స్వామి, సుబ్బారెడ్డి గురుస్వామి, దత్తు గురుస్వామి, రాచప్ప గురుస్వామి,సంగప్ప గురుస్వామి, వంశీగురుస్వామి,నగేష్, మదన్ లాల్, సూర్య కిరణ్,నరేష్, గురు స్వాములు స్వాములు పాల్గొన్నారు

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

- పీపీపీ మోడల్ లో వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం మద్దతు
- ప్రధాని నరేంద్రమోడిని, కేంద్రమంత్రి అమిత్ షాను అరెస్టు చేస్తామని ప్రకటించగలవా..?
- జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడరు
- ఆ ఇళ్లనీ బాత్ రుమ్ లకు ఎక్కువ బెడ్ రూమ్ లకు తక్కువ
- వైసీపీ హయాంలో జగనన్న ఇళ్లపై మంత్రి సెటైర్లు
- 2029 నాటికి పేదల సొంతింటి కల నిజం చేస్తాం
- గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు కేటాయింపు : మంత్రి సవిత



పెనుకొండ, డిసెంబర్ 26, సి.కె న్యూస్ :పీపీపీ మోడల్ లో మెడికల్ కళశాలల నిర్మాణానికి ముందుకొచ్చే కాంట్రాక్టర్లను జైలుకు పంపిస్తామని వైసీపీ బెదిరింపులకు పాల్పడుతోందని, అదే బెస్ట్ మోడల్ అని సమర్థించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడిని, కేంద్రమంత్రి అమిత్ షాను కూడా అరెస్ట్ చేస్తాం అని ప్రకటించగలరా.. ? అని జగన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. అకృత్యాలు, దౌర్జన్యాలు, బెదరింపులతో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికి చూస్తే సహించేది లేదని జగన్ ను, వైసీపీ నేతలను మంత్రి హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు ఇంటి నివేశ స్థల ధ్రువీకరణ పత్రాలను మంత్రి సవిత శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో అన్న ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు 2029 నాటికి రాష్ట్రంలో పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేశామన్నారు. అమరాతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నామన్నారు.

### ప్రధాని మోడిని అరెస్ట్ చేస్తామనగలవా..?

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి జగన ఓర్వలేకపోతున్నాడని మంత్రి సవిత విమర్శించారు. ప్రజలు సైతం చంద్రబాబు పాలనకు జై కొడుతుండడంతో, జగన్, వైసీపీ నాయకులు రప్పా...రప్పా... అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో నిర్మించి, పేదలకు వైద్య విద్య, ఉచిత కార్పొరేట్ వైద్యం త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆశిస్తుంటే జగన్ అడ్డుకుంటున్నారన్నారు. పీపీపీ మోడల్ లో వైద్య కళాశాలలు నిర్మించే కాంట్రాక్టర్లను జైలు పంపిస్తామని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. వైద్య కళాశాలలను పీపీపీ మోడల్ లో నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం మద్దతిచ్చిందని, ఇప్పుడు ప్రధాని నరేంద్రమోడిని, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను అరెస్టు చేస్తామని ప్రకటించగలవా..? అని మంత్రి సవిత సవాల్ విసిరారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి అడ్డుకుంటే సహించేది లేదని జగన్ ను హెచ్చరించారు. వైసీపీ నాయకులు, జగన్ బెదిరింపులకు రాష్ట్రంలో భయపడే వారెవరూ లేరని మంత్రి సవిత స్పష్టంచేశారు

### ఆ ఇళ్లు బాత్ రుమ్ లకు ఎక్కువ బెడ్ రూమ్ లకు తక్కువ

2014-19 మధ్య కాలంలో రాష్ట్రంలో పేదల సొంతింటి నిర్మాణానికి అప్పటి టీడీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని మంత్రి సవిత గుర్తు చేశారు. తరవాత వచ్చిన పేదల సొంతింటి కలను నిర్వీర్యం చేశారన్నారు. సెంటు స్థలంలో బాత్ రూమ్ కు ఎక్కువ బెడ్ రూమ్ కు తక్కువ ఇళ్లను నిర్మించారన్నారు. ఆ అయిదేళ్లలో ఇళ్ల నిర్మాణాలను బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం జగన్ అర్థాంతరంగా నిలిపేసిన ఇళ్లను నిధులిచ్చి, గృహ ప్రవేశాలు చేయించామన్నారు. జగనన్న ఇళ్ల పేరుతో భారీ దోపిడికి పాల్పడ్డారని మంత్రి సవిత విమర్శించారు.

### అర్హులందరికీ సొంతిళ్లు

అంతకుముందు పెనుకొండ తహసీల్దార్ కార్యాలయంలో పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అర్హులైన పేదలందరి సొంతింటి కల నెరవేర్చుతామన్నారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పేదల ఇంటి కోసం కేటాయిస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, ఆర్డీవో ఆనంద్ కుమార్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు నారాయణ స్వామి, శ్రీరాం యాదవ్, సిద్ధలింగప్ప, వెంకటేష్, శ్రీరాములు, బిజెపి నాయకులు రామకృష్ణ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మేకపాటి స్థానంలో కొత్త నేత

**నెల్లూరు, డిసెంబర్ 26, :**
జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా చాలా కుటుంబాలు అండగా నిలిచాయి. ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గం నేతలు తమ సొంత పార్టీలను వదిలి జగన్మోహన్ రెడ్డి వెంట అడుగులు వేశారు. కానీ ఆ పార్టీలో అనుకున్న స్థాయిలో గుర్తింపు సాధించుకోలేకపోయారు. దీంతో ఒక్కొక్కరు బయటకు వెళ్ళిపోయారు. ఇప్పుడు మరో పొలిటికల్ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అటు జగన్మోహన్ రెడ్డి సైతం ఆ ఫ్యామిలీని లైట్ తీసుకోవడంతో ఇక పార్టీలో ఉండడం భావ్యం కాదని భావిస్తున్నట్లు సమాచారం. వారి స్థానంలో ప్రత్యామ్నాయ నేతను బరిలోదించేందుకు అప్పుడే అన్వేషణ ప్రారంభించారట జగన్మోహన్ రెడ్డి. దీంతో ఆ ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు పరిమితమైంది. ఎన్నికల ముంగిట ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని చూస్తోంది.కాంగ్రెస్ పార్టీని విభేదించి జగన్మోహన్ రెడ్డి సొంతంగా పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. ఆ సమయంలోనే నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి ఫ్యామిలీ చేరింది. మేకపాటి రాజమోహన్ రెడ్డి సీనియర్ పొలిటీషియన్. 1989 నుంచి ఆయన ఎంపీ గానే పోటీ చేస్తూ గెలుస్తూ వచ్చారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఎంపీ పదవిని వదులుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. 2012 ఉప ఎన్నికల్లో గెలిచారు కూడా. 2014 ఎన్నికల్లో సైతం ఆయనే సత్తా చాటారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి. అయితే 2019 ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాల నుంచి పక్కకు తప్పుకున్నారు. ఆయన బదులు కుమారుడు గౌతమ్ రెడ్డి రంగంలోకి వచ్చారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహిత నేత గౌతమ్ రెడ్డి. ఆయన వల్లే ఆ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరింది. 2019 ఎన్నికల్లో గౌతంరెడ్డి అసెంబ్లీకి పోటీ చేసి గెలిచారు. జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. అయితే 2022లో చనిపోయారు గౌతమ్ రెడ్డి. ఆయన స్థానంలో తమ్ముడు విక్రమ్ రెడ్డి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ జగన్ మంత్రిగా అవకాశం ఇవ్వలేదు. అప్పటినుంచి మేకపాటి ఫ్యామిలీలో ఒక రకమైన అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది.గత ఎన్నికలకు ముందు మేకపాటి రాజమోహన్ రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. దీంతో మేకపాటి రాజమోహన్ రెడ్డి తో పాటు ఆయన కుమారుడు విక్రమ్ రెడ్డికి టికెట్ ఇచ్చారు జగన్. అయితే నెల్లూరు జిల్లాలో నేతలంతా బయటకు వెళ్లిపోవడంతోనే జగన్ మేకపాటి ఫ్యామిలీకి రెండో టిక్కెట్ కల్పించారు. కానీ 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రాజమోహన్ రెడ్డి కి ప్రాధాన్యత తగ్గించారు జగన్మోహన్ రెడ్డి. ఈ నేపథ్యంలో వ్యాపారాలు పై దృష్టి పెట్టింది మేకపాటి ఫ్యామిలీ. ఇటీవల నెల్లూరు వచ్చిన రాజమోహన్ రెడ్డి పార్టీ అధినేత తీరు మార్చుకోవాలని సూచిస్తూ విలువైన సలహాలు ఇచ్చారు. అయితే దీనిని సానుకూలంగా తీసుకోకుండా ప్రతికూలంగా తీసుకున్నట్లు తెలుస్తోంది జగన్మోహన్ రెడ్డి. అందుకే ఆయన స్థానంలో టిడిపిలో ఉన్న ఒక బడా నేతను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం టిడిపిలో ఎంపీగా ఉన్న ఓ నేతను నెల్లూరుకు రప్పించి ఎంపీగా పోటీ చేయించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అతని కుమారుడికి అసెంబ్లీ టికెట్ ఇస్తానని కూడా ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. మొత్తానికైతే ఈ పరిస్థితులు చూస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ సీనియర్ నేత దూరమైనట్టే.

## పరకామణి, కల్తీ నెయ్యి, పట్టు శాలువాలు, గోవిందరాజు స్వామి టెంపుల్.. ఈ ఏడాదంతా తిరుపతి చుట్టే ఇలా..!

**తిరుమల, డిసెంబర్ 26,**
ఏడుకొండల వాడు, వడ్డీకాసుల వాడు..కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధిలో..నిత్యం ఏదో ఒక ఇష్యూ సంచలనం సృష్టిస్తూనే ఉంది. ఇప్పటికే కల్తీ నెయ్యి, పరకామణి చోరీ ఎపిసోడ్ కొండంత వివాదంగా ఉండగా..ఈ మధ్యే పట్టు శాలువాల స్కామ్ అంటూ దుమారం లేచింది. ఈ ఇష్యూ అలా చల్లారిందో లేదో..ఇప్పుడు ఇంకో వివాదం వెలుగులోకి వచ్చింది. తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ విమాన గోపురం బంగారు తాపడం పనులపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది.గోవిందరాజస్వామి ఆలయంలో 50 కిలోల బంగారం మాయం చేశారన్న ప్రచారం సెన్సేషనల్ అవుతోంది. విమాన గోపురం బంగారం తాపడం పనులకు గత ప్రభుత్వం 100 కిలోల బంగారం కేటాయించగా..అందులో 50 కేజీల గోల్డ్‌ను మాయం చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. 9 లేయర్లతో బంగారం తాపడం వేయాల్సి ఉండగా 2 లేయర్లే వేశారన్న టాక్ వినిపిస్తోంది. బంగారం తాపడం పనులు అసలు కాంట్రాక్టర్ కాకుండా సబ్ కాంట్రాక్టర్ నిర్వహించారన్న చర్చ జరుగుతోంది. ఆలయ గోపురంపై అప్పట్లో 30పైగా విగ్రహాలు ధ్వంసం చేసి బంగారం తాపడం పనులు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అవకతవకలపై చాలా సీక్రెట్‌గా విజిలెన్స్ విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది.లేటెస్ట్ వ్యవహారంపై మరోసారి తిరుమల శ్రీవారి సెంట్రిక్‌గా తీవ్ర దుమారం నడుస్తోంది. గోవిందరాజస్వామి ఆలయ గోపుర తాపడం కోసం కేటాయించిన బంగారంలో గోల్‌మాల్ జరిగిందన్న ప్రచారం పొలిటికల్ కాంట్రవర్సీ అవుతోంది. ఇప్పటికే కల్తీ నెయ్యి ఎపిసోడ్ నేషనల్ టాపిక్ అయింది. దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసి..హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసింది. ఆ తర్వాత పాత ఇష్యూ పరకామణి చోరీ కేసు కలకలం సృష్టించింది. ఫిర్యాదుదారుడు, సాక్షిగా ఉన్న ఆఫీసర్ అనుమానాస్పద మృతి చెందడంతో కూటమి వర్సెస్ వైసీపీ డైలాగ్ వార్‌కు దారితీసింది.ఇక శ్రీవారి పట్టువస్త్రాల స్కామ్



కూడా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు గోవిందరాజస్వామి ఆలయ తాపడం వ్యవహారంతో మరోసారి తిరుమల చుట్టే చర్చ జరుగుతోంది. ఏడాది కాలంలోనే నాలుగు అంశాలు శ్రీవారి భక్తుల మనసును గాయపరిచాయి. కల్తీ నెయ్యి, పరకామణి కేసులో వైసీపీ నేతలు, అప్పటి టీటీడీ ఈవోలు అలిగేషన్స్ ఫేస్ చేస్తున్నారు. పట్టు శాలువాల వ్యవహారంలో విజిలెన్స్ దర్యాప్తు ఉత్కంఠ రేపుతోంది. గోవిందరాజ స్వామి ఆలయ గోపురం తాపడం తయారీలో..50 కిలోల బంగారం చోరీ అయినట్లు ప్రచారం జరుగుతుండటం సంచలనం సృష్టిస్తోంది. గత ప్రభుత్వంలో తిరుమలలో జరిగిన అక్రమాలన్నీ ఒక్కొక్కటి బయటికి తీస్తున్నామని కూటమి పెద్దలు చెప్తుంటే..ప్రతీదానికి వైసీపీకి లింకు పెట్టే కుట్ర చేస్తున్నారని ఫ్యాన్ పార్టీ లీడర్లు రివర్స్ అటాక్ చేస్తున్నారు. తమను హిందూ వ్యతిరేకులుగా చూపించి..లబ్ధి పొందే ప్రయత్నమే తప్ప..అసలు వాస్తవాలేంటో తేల్చడంలో ప్రభుత్వం ఫెయిల్ అయిందంటున్నారు వైసీపీ నేతలు. రూమర్స్, గాలి ప్రచారమే తప్ప..ఎక్కడా తప్పు జరిగినట్లు ప్రూవ్ చేయలేదని..ఏడాది కాలంలో కూటమి సర్కార్ గోబెల్స్ ప్రచారంతో నెట్టుకొస్తుందని ఫ్యాన్ పార్టీ లీడర్లు విమర్శిస్తున్నారు.ఇలా కల్తీ నెయ్యి, పరకామణి చోరీ కేసు, పట్టు శాలువాల స్కామ్..ఇప్పుడు గోవిందరాజస్వామి బంగారం ఇష్యూపై..పొలిటికల్ వార్ నడుస్తుంది. మరోవైపు శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది. వరల్డ్ వైడ్‌గా ఎంతో పేరు ప్రతిష్టలు.. అన్నింటికి మించి కోట్లాది మంది భక్తుల విశ్వాసంగా ఉన్న శ్రీవారి సన్నిధిలో వరుస సంఘటనలు కలకలం రేపుతున్నాయి. గోవిందరాజస్వామి ఆలయ గోపురం బంగారం వ్యవహారం..ఎటు టర్న్ తీసుకుంటుందో..ఎవరి మెడకు ఉచ్చు బిగుసుకుంటుందో వేచి చూడాలి.

# రచ్చకెక్కుతున్న టిక్కెట్ రేసు

**విజయవాడ, డిసెంబర్ 26,**
ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైముంది. కానీ ఇప్పటినుంచే కొన్ని నియోజకవర్గాల్లో టికెట్ రేసు రచ్చకెక్కుతోంది. మరీ ముఖ్యంగా టీడీపీలో టికెట్ ఫైట్ మామూలుగా లేదు. గత ఎన్నికల్లోనే దాదాపు 50 మంది నేతలు టికెట్ త్యాగం చేయాల్సి వచ్చింది. ఇందులో 20 మంది వరకు సీనియర్ లీడర్లు పార్టీ గెలుపు కోసం..పొత్తుల్లో సీటును వదులుకోవాల్సి వచ్చింది.మరికొన్ని చోట్ల యువనేతలకు నామినేటెడ్ పోస్టుల హామీ ఇచ్చి టికెట్ రేస్ నుంచి తప్పించారు. ఇంకొందరు వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరుగుతుందని..అప్పుడు కచ్చితంగా టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారు. కట్ చేస్తే అసెంబ్లీ సీట్ల పెంపుపైన స్పష్టత వచ్చింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీలో 50, తెలంగాణలో 34 అసెంబ్లీ సీట్లు పెరగాల్సి ఉంది. ఒక్కో పార్లమెంట్ స్థానం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెరగాలి. కానీ 2029 ఎన్నికల్లోపే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన పూర్తి కాదని కేంద్రం క్లారిటీ ఇచ్చింది.అయితే 2026లో జనగణన చేపడుతుంటంతో ఇప్పుడు అసెంబ్లీ స్థానాల పెంపు చేయకుండా..సెన్సెస్ పూర్తయిన తర్వాత డీలిమిటేషన్ చేయాలని డిసైడ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వచ్చే అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలు పాత నియోజకవర్గాలతోనే జరుగనున్నాయి. 2029 ఎన్నికల నాటికి అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని ఆశపడ్డ పార్టీలకు, రాజకీయ నేతలకు బిగ్ షాక్ ఇచ్చినట్లు అయింది. 2024లో కూటమిలో భాగస్వామి అయిన టీడీపీ తమ నేతలకు సీట్లు సర్దుబాటు చేసేందుకు నానా అవస్థలు పడింది.గత ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు చేసేందుకు చివరి క్షణం వరకు బుజ్జగింపులు, సామాజిక సమీకరణాలు, పార్టీలో సీనియర్లకు హామీలు చాలా ప్రాసెస్ నడిచింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యత్వాలు, నామినేటెడ్ పోస్టులతో పాటు పార్టీ పదవుల పంపకం కూడా టీడీపీ



హైకమాండ్‌కు ఇబ్బందికరంగా మారింది.టీడీపీకి పట్టు ఉండి..లీడర్ స్ట్రాంగ్‌గా ఉన్న చోటే జనసేన, బీజేపీ టికెట్ కోసం పట్టుబట్టడంతో..చాలా మంది తెలుగు తమ్ముళ్లు సీటు త్యాగం చేశాయి. అధికారంలోకి వస్తే ఏదో పదవి దక్కుతుందని ఆశపడి..ఇప్పటికి ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోపు అసెంబ్లీ సీట్ల పెంపు అయ్యే పని కాదన్న క్లారిటీ వచ్చింది.టీడీపీ హైకమాండ్‌కు ఇప్పటినుంచే గుబులు మొదలైందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికలప్పుడే.. గెలుస్తున్నాం.. అధికారంలోకి వచ్చాక అన్ని విధాలుగా మిమ్మల్ని స్యాటిస్ఫై చేస్తామని కింద మీద పడి హామీ ఒప్పించి టికెట్ త్యాగానికి ఒప్పించారు. ఈ సారి టికెట్ల కేటాయింపు ఎలా.? అసలే ఐదేళ్లు పవర్‌లో ఉంటాం. పైగా అసంతృప్తులు, లీడర్ల వర్గపోరు ఉండనే ఉంది. వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపునకు ఇవన్నీ అడ్డంకిగా మారనున్నాయి. ఏం చేసేదని ఇప్పటినుంచే ఆలోచనలో పడిందట టీడీపీ అధిష్టానం.చాలాచోట్ల కూటమిలో వర్గపోరు నడుస్తోంది. స్టార్టింగ్లో కాస్త రచ్చకెక్కిన లీడర్లు..అధినేతల ఆదేశాలతో.. సర్దుకోకపోయినా.. గొడవ అయితే పడట్లేదు. కలిసి పనిచేయడం కూడా అంతంత మాత్రమే. ఇలాంటి పరిస్థితులున్న వేళ..అసెంబ్లీ ఎన్నికల టికెట్ రేసు..ఇప్పటినుంచే కొన్ని నియోజకవర్గాల్లో కాక రేపుతోంది. అక్కడక్కడ తెలుగు తమ్ముళ్లే తగువ పడుతుంటే..మరికొన్ని చోట్ల, జనసేన, బీజేపీ నేతలతో టీడీపీ నేతలకు టికెట్ ఫైట్ నడుస్తోంది. ఎన్నికల టైమ్ వచ్చే సరికి టికెట్ రేసు, ఆశావహుల ప్రయత్నాలు జోరందుకోవడం ఖాయం. ఇప్పటినుంచే ప్రత్యామ్నాయం ఆలోచించడం..సాధ్యమైనంత వరకు లీడర్లకు టికెట్‌పై క్లారిటీ ఇవ్వడం వంటివి టీడీపీ అధిష్టానం మదిలో ఉన్న అస్త్రాలుగా చెబుతున్నారు. గత ఎన్నికల్లో టికెట్ దక్కని వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వడంతో పాటు..కొందరిని పార్టీ పొలిట్ బ్యూరోలోకి.. మరికొందరిని జిల్లా పార్టీ అధ్యక్ష పగ్గాలు..ఇంకొందర్ని ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులుగా పంపించాలనేది బాబు ఆలోచనగా చెబుతున్నారు. సీట్ల సర్దుబాటు విషయంలో వచ్చే సవాళ్లను టీడీపీ అధిష్టానం ఇంకా ఎలా ఫేస్ చేయబోతోందో వేచి చూడాలి మరి.

## ఫస్ట్ నుంచి ఇంటింటి సర్వే

ఏపీలోని కూటమి ప్రభుత్వం పేద వర్గాల ప్రజలు, మహిళల ఆర్థిక అభివృద్ధికోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఈ క్రమంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటుంది. అయితే, తాజాగా.. ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రతి ఇంటి వివరాలను ప్రభుత్వ రికార్డులలో ఖచ్చితంగా నమోదు చేసేందుకు ఈ సర్వే నిర్వహించనున్నారు. ఏకీకృత కుటుంబ సర్వే – %ఖఖీూ% ప్రారంభిస్తున్నట్లు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ నెల చివరి వారం నుంచి ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభమవుతుందని ప్రభుత్వం వెల్లడించిందిపట్టణాల్లో సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేయనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ప్రస్తుత పరిస్థితిని తెలుసుకుని రికార్డులను సిబ్బంది నవీకరించనున్నారు. అర్హత కలిగిన కుటుంబం, వ్యక్తి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడమే లక్ష్యంగా ఈ సర్వేను ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సర్వే ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా నిజమైన అర్హులను ప్రభుత్వం గుర్తించనుంది.ప్రభుత్వ సమాచారం కచ్చితత్వం, పరిపూర్ణతను మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహించనుంది. కుటుంబ వివరాలను నేరుగా ఇంటి వద్దకు వెళ్లి సిబ్బంది పొందుపర్చనున్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా డేటా రూపొందించడం సహా పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుంది.ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రభుత్వ సిబ్బంది సర్వేను చేపట్టనున్నారు. తద్వారా సమాచారం ఖచ్చితంగా నమోదు అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ప్రభుత్వ పాలన మరింత పారదర్శకంగా సాగేందుకు సర్వే ఉపయోగపడుతుందని ప్రభుత్వం తెలిపింది. అర్హులైన అన్ని కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు, సేవలను అందించేందుకు ఈ సర్వే చేస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

## బెజవాడలో 51 పంచాయితీల విలీనం


అమరావతి రాజధాని నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. మరోవైపు విజయవాడ, గుంటూరు నగరాలతో అమరావతిని కలుపుతూ అభివృద్ధి చేస్తారని అంతా భావించారు. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వేరే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. అమరావతికి ఇంకా నగర రూపురేఖలు ఏర్పడకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఆలోచిస్తోంది. పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు ఐటీ కంపెనీలను తీసుకురావాలన్న ఆలోచనతో ఉంది. అందుకే ఇప్పుడు విజయవాడ ను గుర్తించి గ్రేటర్ గా మార్చాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు 75 గ్రామపంచాయతీలను విజయవాడ నగరపాలక సంస్థలో విలీన ప్రతిపాదన త్వరలో అమలు చేయనున్నట్లు సమాచారం. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ను గ్రేటర్ సివిక్ బాడీగా అప్గ్రేడ్ చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసి మహా విజయవాడ ప్రతిపాదనలను అందించారు. దీంతో విజయవాడ మహానగరం ఆవిర్భావానికి అడుగులు పడినట్లు అయింది. 2017లో నగరపాలక మండలి 51 పంచాయితీల విలీనం ప్రతిపాదన చేయగా.. ఇప్పుడు ఆ జాబితాలో మరో 24 పంచాయితీలను చేర్చారు. దీంతో విజయవాడ ప్రస్తుత జనాభా 23.5 లక్షల నుంచి రెట్టింపు కానుంది. నగర పరిమాణం ఐదు రెట్లు పెరగనుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదిస్తే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రస్తుతం ఉన్న 61.8 చదరపు కిలోమీటర్ల నుంచి.. 500 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది.ఈ విలీన ప్రతిపాదనను ఏపీ ప్రభుత్వం ఆమోదిస్తే.. విశాఖపట్నందాటి రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ గా విజయవాడ అవతరించనుంది. అయితే ఈ విలీన ప్రతిపాదనను చాలామంది వ్యతిరేకిస్తున్నారు. విలీనం కాకుండా వికేంద్రీకరణ కావాలని కోరుతున్నారు. ఈ ప్రతిపాదనపై పౌర సంఘాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం విజయవాడ ఆంధ్రప్రదేశ్ లో రెండో అతిపెద్ద నగరంగా ఉంది. గ్రేటర్ ప్రస్తావన వచ్చినప్పుడల్లా కొన్ని వర్గాలు వ్యతిరేకించడం జరుగుతోంది. గతంలో హైదరాబాద్ విషయంలో కూడా ఇలానే జరిగింది. ప్రభుత్వం మాత్రం స్ట్రాంగ్ గా నిర్ణయించుకుంటే మాత్రం విజయవాడ గ్రేటర్ గా మారడం ఖాయం.తాజాగా విజయవాడను గ్రేటర్ సిటీగామార్చాలన్న ప్రతిపాదన వచ్చిన నేపథ్యంలో.. అమరావతిలో కలపాలన్న డిమాండ్ తెరమరుగు అయినట్టే. అయితే ఇప్పుడు రాష్ట్రానికి రాజధానికి దగ్గరగా ఒక నగరం అవసరం. ఐటీ పరిశ్రమలన్నీ విశాఖకు వెళ్ళిపోతున్నాయి. రాయలసీమలో తయారీ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. ఈ క్రమంలో అమరావతి రాజధాని లో ఎటువంటి పెట్టుబడులు లేవన్న విమర్శలు వస్తున్నాయి. అందుకే గ్రేటర్ విజయవాడ ప్రతిపాదనను ఆమోదించి.. మహానగరంలో పెట్టుబడులు ఆకర్షించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## తమ్మినేనికి చెక్...

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కట్టు దాటుతోంది. నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ల విషయంలో నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రకంపనలు రేపుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో తాజాగా సీనియర్ నేత ధర్మాన కృష్ణ దాస్ చేసిన ప్రకటన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల్లో పెట్టినట్టు ఉంది. సీనియర్ నేతగా ఉన్న ధర్మాన కృష్ణ దాస్.. ఆ జిల్లా పార్టీ అధ్యక్షుడు కూడా. అయితే వచ్చే ఎన్నికల్లో తమ్మినేని పోటీ విషయంలో ఆయన చేసిన ప్రకటన మాత్రం పొలిటికల్ వర్గాల్లో హీట్ రేపుతోంది. వచ్చే ఎన్నికల్లో తమ్మినేని సీతారామును తప్పించి మరొకరిని పోటీ చేయిస్తామన్న ధర్మాన కృష్ణ దాస్ ప్రకటనపై దువ్వాడ శ్రీనివాస్ విభిన్న ప్రకటనలు చేస్తున్నారు. కాళింగ సామాజిక వర్గాన్ని తెరపైకి తెస్తున్నారు.కొద్దిరోజుల కిందట దువ్వాడ శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసింది హై కమాండ్. వ్యక్తిగత కుటుంబ వివాదాలతో ఆయనపై వేటు వేయాల్సి వచ్చింది. అయితే దీని వెనుక ధర్మాన బ్రదర్స్ కుట్ర ఉంది అన్నది దువ్వాడ చేస్తున్న ఆరోపణ. కింజరాపు కుటుంబంతో కలిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేస్తున్నారని ఆరోపణ చేస్తున్నారు. తన ఓటమి వెనుక ధర్మాన కుటుంబ హస్తం ఉందని కూడా సంచలన ఆరోపణలు చేశారు. ఈ పరిస్థితుల్లో ధర్మాన బ్రదర్స్ పై పెద్ద యుద్ధమే ప్రకటించారు దువ్వాడ. దానికి కాళింగ సామాజిక వర్గం ను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం మొదలుపెట్టారు. ఆ సామాజిక వర్గం ద్వారానే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రీఎంట్రీ ఇవ్వడానికి ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు.అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా ఉండేవారు. ఆయనను తప్పించి యువకుడైన చింతాడ రవికుమార్ కు ఆ బాధ్యతలు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి. అప్పటినుంచి తమ్మినేని సీతారాం కూడా మనస్థాపంతో ఉంటూ వస్తున్నారు. ఆయన సైతం కాళింగ సామాజిక వర్గానికి చెందిన నేత. ఇటువంటి పరిస్థితుల్లో టెక్కలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశానికి జిల్లా అధ్యక్షుడి హోదాలో హాజరయ్యారు కృష్ణదాస్. ఈ క్రమంలో వచ్చే పార్లమెంటరీ ఎన్నికల్లో రామ్మోహన్ నాయుడుకు ధీటుగా సరైన అభ్యర్థిని రంగంలోకి దించుతామని చెప్పుకొచ్చారు. అయితే వచ్చే ఎన్నికల్లో ఎంపీగా తమ్మినేని పోటీ చేస్తారని ప్రచారం నడిచింది. అయితే ఆయనకు పెద్దల సభకు కానీ ఎమ్మెల్సీ పదవి గానీ ఇస్తామని కృష్ణ దాస్ చెప్పడం దువ్వాడ శ్రీనివాస్ ఆయుధంగా మలుచుకున్నారు. కాళింగ సామాజిక వర్గాన్ని తరుపైకి తెస్తూ.. కింజరాపు, ధర్మాన బ్రదర్స్ ను కేడి బ్రదర్స్ తో పోల్చారు. వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నేరుగా హెచ్చరించలేదు.

# వింటర్లో మూడ్ స్వింగ్స్..! బయటపడాలంటే..





ఇతర సీజన్లతో పోలిస్తే వింటర్లో ఎక్కువమంది పొద్దున్నే మూడ్ స్వింగ్స్ ఎదుర్కొంటుంటారు. చల్లని వాతావరణం, వ్యాయామాలు తగ్గడం, ఉదయంపూట ఎండ తగలకపోవడం, శరీరంలో విటమిన్ డి లోపించడం వంటివి ఇందుకు కారణం అవుతుంటాయి. ఇక ఒంటరిగా ఉండేవారైతే మరింత ఎక్కువగా మానసిక ఇబ్బందులను ఎదుర్కొనే చాన్సె?స్ ఉంటాయి. దిగాలుగా అనిపించడం, చిన్న విషయానికే అతిగా ఊహించుకొని బాధపడటం వంటి ప్రతికూల మానసిక పరిస్థితులు కూడా వేధిస్తుంటాయి. అయితే కొన్ని రకాల ఆహారాలు తీసుకోవడం ద్వారా ఇలాంటి మూడ్ స్వింగ్స్ నుంచి బయటపడవచ్చు అంటున్నారు మానసిక ఆరోగ్య నిపుణులు. డార్క్ చాక్లెట్ : ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనోల్స్ పుష్కలంగా ఉండే ఆహారాల్లో డార్క్ చాక్లెట్ ఒకటి. దీనిని తినడంవల్ల బాడీలో సెరటోనిన్ హార్మోన్ లెవల్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చలికాలంలో తినడంవల్ల ఒత్తిడి, ఆందోళన, ఒంటరితనం వంటి భావాల నుంచి బయటపడవచ్చు. నేరుగా తినడానికి ఇష్టపడని వారు ఓట్స్, కాఫీ, హెల్తీ డ్రింక్స్లోనూ దీనిని కలిపి తీసుకోవచ్చు. దీనివల్ల మనసు ఉల్లాసంగా, ఉత్సాహంగా మారుతుంది. నట్స్ అండ్ సీడ్స్ : శరీరానికి మేలు చేసే పోషకాలకు మూలం కాబట్టి బాదం, జీడిపప్పు, వాల్ నట్స్, అట్లనే సన్ ఫ్లవర్ సీడ్స్, గుమ్మడి విత్తనాలు, ఇతర తినగలిగే కాయగూరల గింజలు ఆహారంలో భాగంగా తీసుకుంటే మూడ్ స్వింగ్స్ తగ్గుతాయి. హ్యాపీనెస్ ఏర్పడుతుంది. ఎందుకంటే ఇవన్నీ సెరోటోనిన్ హార్మోన్ను పెంచుతాయి. అలాగే వీటిలోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అరటి పండ్లు, ఓట్స్ ఫ్యాటీఫిష్ : ప్రతీ సీజన్లో అందుబాటులో ఉండే ముఖ్యమైన ఫలాల్లో అరటి పండ్లు ఒకటి. వీటిలో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. చలికాలంలో తరచుగా తినడంవల్ల ఫీల్ గుడ్ హార్మోన్లుగా పేర్కొనే డొపమైన్, అలాగే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో మీరు సంతోషంగా ఉండగలుగుతారు. అలాగే ఓట్స్లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి వీటిని ఆహారంగా తీసుకుంటే నీరసం, బద్ధకం పోతాయి. మానసిక పరిస్థితి మెరుగు పడుతుంది. బ్యాడ్ మూడ్ స్వింగ్స్ను పోగొట్టే ముఖ్యమైన ఆహారాల్లో ఫ్యాటీ ఫిషెస్ కూడా ముఖ్యమైనవి. ముఖ్యంగా సాల్మోన్, టునా వంటి చేపల్లో ఒమేగా –3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన భావాలను దూరం చేస్తాయి. స్ట్రా బెర్రీ, బ్లూ బెర్రీ, బ్లాక్ బెర్రీ వంటివి కూడా ప్రతికూల మానసిక స్థితిని పోగొడతాయి. హ్యాపీనెస్ను పెంచుతాయి.

# చిన్న ట్రిక్‌తో సైకాలజిస్టులను ఫిదా చేసిన స్టార్ హీరోయిన్?



ఆమె వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ ఒక పర్ఫెక్ట్ రోల్ మోడల్. భర్త క్రికెట్ దిగ్గజం కావడంతో సహజంగానే వారి ఇంట్లో ఆరోగ్యం, ఫిట్‌నెస్ విషయంలో చాలా కఠినమైన నియమాలు ఉంటాయి. ఆమె వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ ఒక పర్ఫెక్ట్ రోల్ మోడల్. భర్త క్రికెట్ దిగ్గజం కావడంతో సహజంగానే వారి ఇంట్లో ఆరోగ్యం, ఫిట్‌నెస్ విషయంలో చాలా కఠినమైన నియమాలు ఉంటాయి. అయితే, చిన్న పిల్లలకు పోషకాహారం తినిపించడం అనేది ఏ తల్లికైనా ఒక పెద్ద సవాలుతో కూడుకున్న పని. సాధారణంగా తల్లులు పిల్లలకు భయం చెప్పి లేదా మొండిగా ఆహారం తినిపిస్తుంటారు. కానీ ఈ స్టార్ హీరోయిన్ మాత్రం తన ముద్దుల కూతురి విషయంలో ఒక వినూత్నమైన మార్గాన్ని ఎంచుకుంది. ఆమె అనుసరిస్తున్న ఈ విధానం చూసి కేవలం నెటిజన్లు మాత్రమే కాదు, చైల్డ్ సైకాలజిస్టులు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇంతకీ ఆ 'స్టార్ మామ్' ఎవరు? చాలామంది తల్లులు పిల్లలు తినకపోతే టీవీ చూపించడమో లేదా బెదిరించడమో చేస్తుంటారు. కానీ ఈ నటి మాత్రం అలాంటి పద్ధతులకు స్వస్తి పలికింది. ఆహారం విషయంలో ఆమె మూడు ముఖ్యమైన సూత్రాలను పాటిస్తోంది. ప్లేట్‌లో ఏ ఆహారం ఉండాలో పిల్లలనే నిర్ణయించుకోనివ్వాలి. దీనివల్ల తమకు నచ్చిన వస్తువును తింటున్నామనే భావన పిల్లల్లో కలుగుతుంది. కూరగాయలు, పండ్లు తింటే శరీరానికి ఎలాంటి శక్తి వస్తుందో చిన్న చిన్న కథల రూపంలో ఆమె వివరిస్తుంది. అంటే 'ఇది తింటే నువ్వు సూపర్ గర్ల్ అవుతావు' అని చెప్పడం లాంటివి అన్నమాట. తల్లిదండ్రులు తింటున్నది చూసి పిల్లలు ఎక్కువగా నేర్చుకుంటారు. అందుకే ఆమె కూడా తన కూతురితో కలిసి ఆరోగ్యకరమైన భోజనాన్ని తింటూ ఆమెకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ నటి అనుసరిస్తున్న పద్ధతిని నిపుణులు 'పాజిటివ్ రీఇన్‌ఫోర్స్‌మెంట్' అని పిలుస్తున్నారు. ఆహారంపై పిల్లలకు భయం లేదా అయిష్టత కలగకుండా, అది ఒక ఇష్టమైన పనిగా మార్చడంలో ఈమె సక్సెస్ అయిందని వారు చెబుతున్నారు. ఆహారాన్ని ఒక రివార్డ్‌లా కాకుండా, జీవనశైలిలో భాగంగా నేర్పించడం వల్ల భవిష్యత్తులో పిల్లలు ఊబకాయం వంటి సమస్యల బారిన పడకుండా ఉంటారని నిపుణుల అభిప్రాయం. తన కుమార్తె వామికను ఆరోగ్యంగా పెంచడంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటున్న ఆ స్టార్ హీరోయిన్ మరెవరో కాదు.. అనుష్క శర్మ! అవును, విరాట్ కోహ్లీ భార్యగా, బాధ్యతగల తల్లిగా అనుష్క ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుంది. వామికను చిన్నప్పటి నుండే ప్రాసెస్ చేసిన ఫుడ్స్‌కు దూరంగా ఉంచి, సేంద్రీయ, ఇంటి భోజనానికి అలవాటు చేస్తోంది. దీనివల్ల వామికకు ఆహారం పట్ల ఒక మంచి అవగాహన ఏర్పడుతుందని అనుష్క విశ్వసిస్తోంది.

# కొత్త సంవత్సరం మొదటి రోజు మహిళలు తప్పక చేయాల్సిన పనులు



కొత్త ఏడాది ప్రారంభం కాబోతుంది. 2025 ముగిసి, 2026 ప్రారంభం కానుంది. ఈ సంవత్సరంలో ఆనందంగా ఉండి, డబ్బుకు ఎలాంటి లోటు ఉండకూడదు అంటే మహిళలు తప్పకుండా కొన్ని పనులు చేయాలి అని చెబుతున్నారు పండితులు. కొత్త సంవత్సరంలో ఇంటిలో ఆనందాలు వెల్లివెరియాలి, ఆరోగ్యంగా ఉండాలంటే మహిళలు తప్పకుండా కొన్ని పనులు చేయాలంట, దీని వలన ఇంటిలో సంపద పెరగడమే కాకుండా సంవత్సరం మొత్తం లక్ష్మీ దేవి అనుగ్రహం ఉంటుంది. అనుకున్న పనులన్నీ సరైన సమయానికి పూర్తి అవుతాయని చెబుతున్నారు నిపుణులు. కొత్త సంవత్సరం మొదటి రోజు మహిళ తప్పకుండా ఇంటిముందు అందంగా ముగ్గులు వేసి, తులసి చెట్టును పూజించి, దానికి ఎరుపు రంగు దారం కట్టాలంట. అంతే కాకుండా తులసి పూజ చేస్తూ, విష్ణు మంత్రాలు జపించాలి. దీని వలన ఇంటిలో సంపద పెరుగుతుందంట. ఆరోగ్యపరంగా, ధన పరంగా కలిసి వస్తుందని చెబుతున్నారు వాస్తు నిపుణులు. సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించడం : కొత్త సంవత్సరం మొదటి రోజు ఏ గృహిణి అయితే ఉదయాన్నే బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి, గంగాజలంతో స్నానం చేసి, సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పిస్తారో, వారి ఇంట ఆనందాలు నెలకొంటాయంట. అంతే కాకుండా వారిపై సూర్య భగవానుడి అనుగ్రహం, లక్ష్మీదేవి అనుగ్రహం సంవత్సరం మొత్తం ఉంటుందంట. నూతన సంవత్సరం దంపతులు ఇంటి పెద్దవారి నుంచి ఆశీర్వాదం పొందాలి. అలాగే తమ పిల్లలకు కూడా ఆశీర్వచనం ఇవ్వాలంట. దీని వలన పెద్దల ఆశీర్వాదం, భగవంతుడి చల్లని చూపు మీ పై ఉండి, మీకు లోటు రాకుండా చూస్తాడంట. అంతే కాకుండా పెద్దలను గౌరవించే చోట ధనానికి లోటే ఉండదంట. అలాగే 2026 సంవత్సరం మొదటి రోజున ఇష్టదైవాన్ని పూజించాలి. ముఖ్యంగా ఈ రోజు వినాయకుడిని పూజించి, శివ పూజ చేయడం, అలాగే, మీ చేతులతో స్వయంగా స్వీట్ తయారు చేసి దేవుడికి నైవేద్యం సమర్పించడం, ఆవుకు ఆహారం ఇవ్వడం చాలా శుభప్రదం.


## హై బీపీతో బాధపడుతున్నారా..?



హైబీపీ అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇటువంటి పరిస్థితులలో, చాలా మంది రక్తపోటును నియంత్రించడానికి నిమ్మకాయ నీరు తాగమని సిఫార్సు చేస్తారు. నిమ్మకాయలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. అధిక రక్తపోటును సైలెంట్ కిల్లర్ అంటారు. ఇది మన శరీరంలో ఎలాంటి హెచ్చరిక లేకుండానే నిశ్శబ్దంగా పెరిగి.. తీవ్ర అనారోగ్యాల బారిన పడేలా చేస్తుంది. హైపర్ టెన్షన్ క్రమంగా గుండె, మూత్రపిండాలు, రక్త నాళాలను దెబ్బతీస్తుంది. అంతేకాకుండా.. హైబీపీ అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇటువంటి పరిస్థితులలో, చాలా మంది రక్తపోటును నియంత్రించడానికి నిమ్మకాయ నీరు తాగమని సిఫార్సు చేస్తారు. నిమ్మకాయలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచివి. కానీ ఇది అధిక రక్తపోటును నియంత్రించగలదా? ఎన్‌సిబిఐ అధ్యయనాల ప్రకారం, నిమ్మకాయ నీరు దాని సిట్రిక్ యాసిడ్, విటమిన్ సి కారణంగా రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇవి రక్త నాళాలను సడలించి శరీరంలో హైడ్రేషన్‌ను పెంచుతాయి. అయితే, ఇది చికిత్స కాదని, సహాయక ఆహారం మాత్రమే అని నివేదిక పేర్కొంది. ఆసియన్ జర్నల్ ఆఫ్ నర్సింగ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ – నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, నిమ్మకాయలలోని విటమిన్ సి రక్త నాళాలను సడలిస్తుంది.. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. నిమ్మకాయలలో విటమిన్ సి, సిట్రస్ ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి యాంటీఆక్సిడెంట్ మద్దతు, వాస్కులర్ ఆరోగ్యానికి సంబంధించిన సమ్మేళనాలు. ఈ పోషకాలు రక్తనాళాల ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. సరైన ఆర్ద్రీకరణను ప్రోత్సహిస్తాయి. ఇది సరైన రక్త ప్రసరణకు అవసరం. హైడ్రేషన్ పెంచడంలో సహాయపడుతుంది: నిమ్మకాయ నీరు శరీరంలో హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి చాలా అవసరం. ఇది ధమనులను ఆరోగ్యంగా ఉంచుతుంది.. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. తద్వారా గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది.

## బొప్పాయి, కివి.. ఆరోగ్యానికి ఏది మంచిది?





ప్రస్తుత కాలంలో చాలా మందిని వేధిస్తున్న ప్రధాన సమస్యలు అజీర్ణం, మలబద్ధకం, కడుపు ఉబ్బరం. ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు చాలా మంది సహజసిద్ధమైన పరిష్కారం కోసం పండ్లపై ఆధారపడతారు. ముఖ్యంగా బొప్పాయి, కివి వంటి పండ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయని మనకు తెలుసు. బొప్పాయిలో పాపైన్ అనే ప్రత్యేక ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తీసుకున్న ఆహారంలోని ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. భోజనం తర్వాత బొప్పాయి తినడం వల్ల తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. బొప్పాయిలో పాపైన్ అనే ప్రత్యేక ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తీసుకున్న ఆహారంలోని ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. భోజనం తర్వాత బొప్పాయి తినడం వల్ల తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. 157 గ్రాముల చిన్న బొప్పాయిలో సుమారు 2.67 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం, ఉబ్బరం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. తేలికపాటి అజీర్ణం, క్రమం లేని ప్రేగు కదలికలతో బాధపడేవారికి బొప్పాయి సురక్షితమైన ఎంపిక. కివి పండులో ఆక్టినిడిన్ అనే ఎంజైమ్ పుష్కలంగా ఉంటుంది. ఇది బొప్పాయి కంటే కూడా వేగంగా ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయగలదని పరిశోధనలు చెబుతున్నాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో, మానసిక స్థితిని మెరుగుపరచడంలో కివి పండు మహిళలకు ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఫైబర్ మాత్రమే కాకుండా యాంటీఆక్సిడెంట్లు, విటమిన్–ఇ అధికంగా ఉంటాయి. రెండు పండ్లు మలబద్ధకానికి మంచివే అయినప్పటికీ, కొన్ని పరిమితులు ఉన్నాయి. కివి పండులో అసిడిటీ పెరిగే అవకాశం ఉన్నందున, అందరికీ ఇది సరిపడకపోవచ్చు. అలాంటి వారు తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. ప్రతిరోజూ తినడానికి బొప్పాయి అత్యుత్తమమైనదిగా నిపుణులు చెబుతున్నారు. ఇది అన్ని కాలాల్లో అందుబాటులో ఉండటమే కాకుండా జీర్ణకోశాన్ని ప్రశాంతంగా ఉంచుతుంది. మీ సమస్య తీవ్రతను బట్టి ఈ పండ్లను ఎంచుకోవచ్చు. తీవ్రమైన ప్రోటీన్ అజీర్ణం ఉంటే కివిని, సాధారణ జీర్ణ ప్రక్రియ మెరుగుపడాలంటే బొప్పాయిని మీ ఆహారంలో భాగం చేసుకోండి.

## ఆఫీసులో ప్రమోషన్ అందుకోవాలా!



చాలా మందికి తాము పని చేసే ఆఫీసులో త్వరగా ప్రమోషన్ అందుకోవాలి. మంచి పొజిషన్‌కు వెళ్లాలి అనే కోరిక ఉంటుంది. దీని కోసం కొంత మంది చాలా కష్టపడుతారు. కానీ కొంత మంది ఎంత కష్టపడినా, తగిన గుర్తింపు లభించదు. అయితే ఇలా మీ ఆఫీసులో మీరు విజయం సాధించలేకపోతే తప్పకుండా కొన్ని వాస్తు చిట్కాలు పాటించాలి అంటున్నారు నిపుణులు. ఇంటి తర్వాత ఎక్కువ మంది సమయం గడిపేది ఆఫీసులోనే అందుకే, మీరు పనిచేసే చోట ప్రశాంతకరమై వాతావరణం నెలకొనాలి, సానుకూల శక్తి ఉండాలి అంటే తప్పకుండా కొన్ని వాస్తు నియమాలు పాటించాలంట. ముఖ్యంగా కొన్ని వస్తువులు మీ డెస్క్ దగ్గర పెట్టుకోవడం వలన మీరు చేసే పనిలో ఆటంకాలు లేకుండా, పనికి తగిన గుర్తింపు లభిస్తుందంట. ఇంతకీ ఆ వస్తువులు ఏవో ఇప్పుడు చూద్దాం. లక్కీ వెదురు : లక్కీ వెదురు మీ ఆఫీస్ డెస్క్ వద్ద పెట్టుకోవడం వలన అదృష్టం కలిసి వస్తుదని చెబుతున్నారు వాస్తు శాస్త్ర నిపుణులు. ఇది ప్రతి కూల శక్తిని దూరం చేసి, సానుకూల శక్తిని తీసుకొస్తుంది. అదే విధంగా ఈ మొక్క మీ డెస్క్ వద్ద ఉండటం వలన అన్ని విధాల కలిసి వస్తుందంట. తాబేలు : తాబేలు విగ్రహం వాస్తు దోషాలను తగ్గిస్తుంది. అయితే ఎవరు అయితే ఆఫీసులో సమస్యలు ఎదుర్కొంటున్నారో, వారు డబ్బు ఆదా చేయడానికి, త్వరగా ప్రమోషన్ పొందడానికి మీ డెస్క్ వద్ద తప్పకుండా తాబేలు విగ్రహం పెట్టుకోవాలంట. ఇది మీకు మంచి ఫలితాలను ఇస్తుంది. క్రిస్టల్ ట్రీ : వాస్తు శాస్త్రం ప్రకారం ఎవరు అయితే క్రిస్టల్ ట్రీ తమ ఆఫీస్ డెస్క్ వద్ద పెట్టుకుంటారో, వారు తమ పనిలో విజయం సాధిస్తారంట. అదే విధంగా నిలిచిపోయిన పనులు త్వరగా పూర్తి అవుతాయి. మీకు మంచి గుర్తింపు లభిస్తుంది. పిరమిడ్ : మీరు పని చేసే కార్యాలయంలో, మీ డెస్క్ వద్ద పిరమిడ్ పెట్టుకోవడం చాలా శుభప్రదం. ఇది మీ అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఆఫీసులో మీకు శాంతియుత వాతావరణాన్ని క్రియేట్ చేస్తుందంట.

# జమ్ము బ్యూటీ అరవ స్టార్లతో బిజీ!



మిషా నారంగ్ సాధారణ దుస్తులలో అప్రయత్నంగా మనోజ్ఞతను ప్రదర్శిస్తుంది

శ్రద్ధా శ్రీనాథ్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. %-%జెర్సీ%-%తో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు తొలి సినిమాతోనే మంచి పెర్ఫార్మర్ గా ప్రూవ్ చేసుకుంది. %-%జోడీ%-,-% కృష్ణా అండ్ హిజ్ లీలా%-, -%మెకానిక్ రాకీ%-, -%డాకు మహారాజ్%-% లాటి చిత్రాల్లో నటించింది. కానీ నటిగా మాత్రం టాలీవుడ్ లో స్థిరపడలేకపోయింది. అందం, అభినయం అన్ని ఉన్నా? బిజీ స్టార్ గా మారలేకపోయింది. అందుకు ట్యాలెంట్ ఒక్కటే ఉంటే సరిపోదు. గ్లామర్ పాత్రలకు సై అంటే నిలబడగలం అన్న విషయాన్ని అమ్మడు ఆరంభంలోనే గుర్తించింది. ఆ రకంగా వచ్చిన చాలా అవకాశాలను వదలుకుంది.



**నాలుగేళ్ల తర్వాత బిజీ:**

నటిగా కొన్ని పరిమితులు విధించుకునే పని చేసింది. దీంతో ఆమె కంటే వెనుకొచ్చిన చాలా మంది తారలు అగ్ర హీరోయిన్లగా ఎదిగారు. ఇండస్ట్రీలో గ్లామర్ పాత్రలకు వచ్చే గుర్తింపు పెర్ఫార్మెన్స్ ఓ రియేంటెడ్ పాత్రలకు రాదు? అన్నది ఈ బ్యూటీ విషయంలో మరోసారి ప్రూవ్ అయింది. -జెర్సీ - తర్వాత రెండుమూడు సినిమాలు వెంట వెంటనే చేసినా ఆ తర్వాత కొత్త ఛాన్సులందుకోవడానికి ఏకంగా నాలుగేళ్లు సమయం పట్టింది. ఇదంతా అమ్మడి గ్రాఫ్ పరిశీలిస్తే అర్దమైన విషయం. చివరిగా సొగసరి తెలుగులో కమిట్ అయిన చిత్రం - కలియుగం 2064 - .

**రెండు సినిమాలతో బిజీ:**

కానీ ఈ సినిమా ఇంకా రిలీజ్ అవ్వలేదు. ఏడాది కాలంగా సెట్స్ లోనే ఉంది. అప్పటి నుంచి ఎలాంటి అప్ డేట్ కూడా రాలేదు. మరి శ్రద్దా శ్రీనాద్ తాజా అప్ డేట్ ఏంటి? అంటే అరవ స్టార్లతో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది విష్ణు విశాల్ కి జోడీగా - ఆర్యన్- అనే చిత్రంలో నటించింది. ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ లో అమ్మడు పేరుకే హీరోయిన్ తప్ప! అందులో శ్రద్దాకి పెద్దగా గుర్తింపు అంటూ లేదు. ప్రస్తుతం %-%బ్రో కోడ్%-% అనే చిత్రంలో నటిస్తోంది. ఇదీ డీలే అవుతోన్న ప్రాజెక్ట్ . రెండు నెలల క్రితమే ప్రారంభమైంది. కానీ ఆ తర్వాత మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు.

**అక్కడ ఎంట్రీకి భిన్నంగా:**

నటిగా కన్నడ, మలయాళ భాషల్ని కూడా టచ్ చేసింది. బాలీవుడ్ లో మాత్రం ఇంకా అడుగులు పెట్టలేదు. మరి కొత్త ఏడాదిలో అక్కడా అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలు పెడుతుందేమో చూడాలి.

అమ్మడు నేటివ్ జమ్మ అండ్ కశ్మీర్. ఈ ప్రాంతం నుంచి వచ్చే బ్యూటీలు ముందుగా బాలీవుడ్ లోనే అడుగు పెడతారు. అటుపై సౌత్ సినిమాలపై దృష్టి పెడతారు. శ్రద్దా శ్రీనాధ్ మాత్రం అందుకు భిన్నంగా మాలీవుడ్ లో లాంచ్ అయి అటుపై ఇతర భాషల్లోకి ఎంట్రీ ఇచ్చింది. మరి ఈ బ్యూటీ మళ్లీ టాలీవుడ్ ప్రయత్నాలు చేస్తుందా? అన్నది చూడాలి.



నేహా శెట్టి మెత్తని గులాబీ చీరలో అబ్బురపరిచింది, కాలాతీత గాంభీర్యాన్ని ఆలింగనం చేసుకుంది

## 2025 లో మాలీవుడ్ రికార్డ్ బ్రేకింగ్ హిట్స్




%2025 మలయాళ సినిమాకి కలిసొచ్చిన సంవత్సరం. కొన్ని భారీ బాక్సాఫీస్ హిట్లు వచ్చాయి. మలయాళీలు స్వభాషలోనే కాదు, ఇరుగు పొరుగునా భారీ ప్రభావం చూపారు. మంచి ఆలోచనలతో నిండిన ఫాంటసీ కథలు అయినా, హృదయాల్ని కదిలించే మెలో డ్రామాలు, పొలిటికల్ థ్రిల్లర్లు.. జానర్ ఏదైనా ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద లాభాల్ని అందించిన సినిమాలు వచ్చాయి. ఈ ఏడాది భారీగా ఆర్జించిన టాప్ 10 మలయాళ సినిమాల వివరాల్లోకి వెళితే..

**లోకః చాప్టర్ వన్:** చంద్ర%-%.. 2025లో విడుదలైన మొదటి మలయాళ చిత్రమిది. కళ్యాణి ప్రియదర్శన్, నస్లెన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ ఫాంటసీ-థ్రిల్లర్ అద్భుతమైన కథ, నటీనటుల అసమాన ప్రదర్శన కారణంగా బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించింది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 303 కోట్లు వసూలు చేసింది. ఒక నాయికా ప్రధాన చిత్రం ఇంత పెద్ద హిట్టవ్వడం ఊహించనిది.

**L2: ఎంపురాన్ - ..** మోహన్ లాల్ ప్రధాన పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని సాధించింది. లూసిఫర్ సిరీస్ లో రెండో భాగమిది. రాజకీయాల నేపథ్యంలో రక్తి కట్టించే థ్రిల్లర్ చిత్రంగా మనసులు గెలుచుకుంది. అగ్ర తారల నట ప్రదర్శన కారణంగా ఇది ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను సాధించింది. ఈ చిత్రం రూ. 263.6 కోట్లు వసూలు చేసింది.

**తుడరుమ్..** మోహన్‌లాల్ - శోభన ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ చిత్రం మరో పెద్ద హిట్ చిత్రంగా నిలిచింది. భావోద్వేగాలను పలికించే చక్కని థ్రిల్లర్ చిత్రమిది. ఇది చాలా కాలం పాటు థియేటర్లలో ప్రదర్శితమైంది. 2025 లో అతిపెద్ద హిట్‌లలో ఒకటిగా నిలిచింది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 231.3 కోట్లు వసూలు చేసింది.

**డైస్ ఇరే** .. ఈ సంవత్సరపు అతిపెద్ద సర్ ప్రైజ్‌లలో ఇది ఒకటి. ప్రణవ్ మోహన్‌లాల్ ఇందులో ప్రధాన పాత్రధారి. మంచి కథ, అర్థవంతమైన సన్నివేశాలతో ఈ సినిమా రక్తి కట్టించింది. ఈ హారర్ థ్రిల్లర్ ప్రపంచవ్యాప్తంగా రూ. 81.85 కోట్లు వసూలు చేసింది.

**కలం కావల్..** ఈ చిత్రంలో మమ్ముట్టి మునుపెన్నడూ లేని విధంగా ఒక సీరియల్ కిల్లర్ పాత్రలో నటించారు. ఇది ఆయన వయస్సు, హోదాకు భిన్నమైన రిస్కీ ప్రయత్నం. అతడి సాహసం ఫలించింది. కలం కావల్ 2025 సంవత్సరంలో టాప్ హిట్ లలో ఒకటిగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా రూ. 76.07 కోట్లు వసూలు చేసింది.

**హృదయపూర్వం..** ఈ చిత్రంలో మోహన్‌లాల్-యు మాళవిక మోహనన్ ప్రధాన పాత్రల్లో నటించారు. కేరళ ప్రజలకు ఈ ఫ్యామిలీ డ్రామా బాగా నచ్చింది. ఇది ఈ సంవత్సరం బాక్సాఫీస్ వద్ద అతిపెద్ద హిట్‌లలో ఒకటిగా నిలిచి రూ. 41.32 కోట్లు వసూలు చేసింది.

**అలప్పుజ జింఖానా...** నస్లెన్ నటించిన ఈ స్పోర్ట్స్ డ్రామా గురించి చాలా మంచి టాక్ రావడంతో 2025లో అతిపెద్ద హిట్‌లలో ఒకటిగా నిలిచింది. ఇది విమర్శకుల ప్రశంసలు పొందింది. బాక్సాఫీస్ వద్ద కూడా బాగా రాణించింది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 65 కోట్లు వసూలు చేసింది. అనస్వర రాజన్ ప్రధాన పాత్రలో నటించిన %-%రేఖాచిత్రం%-% ఒక సరదా కథ. ఆసక్తికర పాత్రలతో రక్తి కట్టించడంతో బాక్సాఫీస్ వద్ద చాలా బాగా ఆడింది. ఈ చిత్రం (ప్రపంచవ్యాప్తం గా) రూ. 49.3 కోట్లు వసూలు చేసింది. %-%పొన్మన్% ఈ సంవత్సరం అతిపెద్ద హిట్‌లలో ఒకటిగా నిలిచింది. ఈ చిత్రం భారతదేశంలో రూ. 10.5 కోట్లకు పైగా వసూలు చేసింది. బ్రోమాన్స్%-%.. బడ్జెట్‌కు తగ్గట్టుగా బాగా రాణించింది. ఇది థియేటర్లలో బాగా రాణించడంతో టాప్ టెన్‌లో కొనసాగింది. ఈ చిత్రం (భారతదేశంలో) రూ. 8.45 కోట్లకు పైగా వసూలు చేసింది.